IYYALATELANGANA

# ఇయ్యాల తెలంగాణ

మన భాష – మన యాస

iyyalatelangana.com facebook.com/iyyalatelangana twitter.com/iyyalatelangana printerest./iyyalatelangana

హైదరాబాద్ | శుక్రవారం 29-08-2025 | సంపుటి :10 | సంచిక :79 | పేజీలు 8 | వెల. రూ॥ 4 /-

# భారీ వర్షాలతో తెలంగాణ అతలాకుతలం.



హైదరాబాద్,ఆగస్టు28: రాష్ట్రంలో వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఏరియల్ సర్వే నిర్వహించారు.కొద్ది రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ,అతి భారీ వర్షాలు తెలంగాణ అతలాకుతలం అయ్యింది.గత యాభై ఏళ్ల చరిత్రను తిరగ రాస్తూ రాష్ట్రంలో పలు జిల్లాలు వరద ముంపుకు గురయ్యాయి.రాష్ట్రంలోని భారీ రిజర్వాయర్లన్నీ నిండు కుండలా ఉన్నాయి.దాదాపు అన్ని ప్రాజెక్టుల్లో ఇన్ ఫ్లో కు సమానంగా ఔట్ ఫ్లో పంపిస్తున్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు.ప్రాజెక్టుల పరిస్థితులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాన్ రెడ్డి, సి ఎస్, డి జి పి లతో కలిసి పెద్దపల్లి,కామారెడ్డి,మెదక్ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్హించి అధికారులతో పరిస్థితిని సమీక్షిస్తున్నారు.కామారెడ్డి లో వర్షాలపై సమీక్షిస్తున్నారు.మెదక్‌లో రెండు రోజుల్లో 30 సెం.మీ వర్షం పడింది85 ప్రాంతాల్లో రోడ్లపై వరద ప్రవాహం ఉందివిలేకరులతో మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.వరదకు పలుచోట్ల రోడ్లు ధ్వంసమయ్యాయి.సిద్దిపేట జిల్లాలో కూడవెల్లి వాగు ఉప్పొంగుతుంది.ప్రజలెవరూ ఇంటి నుంచి బయటకు రావొద్దుసహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయిజిల్లా వ్యాప్తంగా 900 మందిని రెస్క్యూ చేశాంఆహారం, తాగునీరు అందిస్తున్నా మని కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు.కామారెడ్డి ముంపు ప్రాంతాల్లో దయనీయ పరిస్థితిఇళ్లను వదిలి

## సీఎం ఏరియల్ సర్వే

పునరావాస కేంద్రాలకు బాధితులుజీఆర్, హౌసింగ్ బోర్డుల కాలనీలో వరద ప్రవాహంవరద ప్రభావిత ప్రాంతాలను పర్యవేక్షించిన అధికారులు.సిద్దిపేట రోడ్లపై భారీగా వరదపాత బస్‌స్టాండ్, కొత్త బస్‌స్టాండ్ ప్రాంతాల్లో వరదతీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులునీట మునిగిన పలు కాలనీలు, ప్రజల అవస్థలు పడుతున్నారు.వరద ప్రాంతాల్లో పర్యటించాలని కేటీఆర్ నిర్ణయంసిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల్లో పర్యటించనున్న కేటీఆర్ ముందుగా సిరిసిల్ల జిల్లా నర్మలలో కేటీఆర్ పర్యటనఅనంతరం కామారెడ్డి జిల్లాలో కేటీఆర్ పర్యటించారు.మరోవైపు కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా కరీంనగర్,సిరిసిల్ల జిల్లాలో పర్యటిస్తున్నారు.మెదక్ జిల్లాలో మాజీమంత్రి హరీష్‌రావు పర్యటనముంపు గ్రామాలను సందర్శించిన హరీష్‌రావువరదలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందిప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని ఉంటప్రాణ, ఆస్తినష్టం తగ్గేదని హరీష్‌రావు అన్నారు.మెదక్ జిల్లా రాజాపేట్ వరదల్లో ఇద్దరు మృతిచెందారుహెలికాప్టర్ పంపి ఉంటే ప్రాణాలతో బయటపడేవారనీ హరీష్‌రావు అన్నారు.మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలిపంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలిమెదక్ ముంపు ప్రాంతాల్లో..ప్రజలు తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారుప్రభుత్వం సహాయక చర్యలను వేగవంతం చేయాలనీ మాజీ మంత్రి హరీష్‌రావు కోరారు.జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశంతెలంగాణలో 11 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం13 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.కామారెడ్డిలో క్లౌడ్ బరస్ట్ జరిగింది-మంత్రి సీతక్కకామారెడ్డి వెళ్లి పరిస్థితి సమీక్షిస్తాంవరదలపై సీఎం రేవంత్ సమీక్షలు చేస్తున్నారుపోచారం డ్యామ్ ప్రస్తుతానికి సురక్షితంగా ఉందిఇప్పటివరకు ముగ్గురు మృతిచెందినట్టు నివేదిక ఉందివరదలతో ఆస్తి నష్టం ఎక్కువగా జరిగిందనీ మంత్రి సీతక్కపేర్కొన్నారు.వరద తగ్గాక నష్టం అంచనా వేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.మెదక్‌జిల్లా హవేలి ఘనపూర్ మండలం రాజ్‌పేట్‌లోవాగులో గల్లంతైన బెస్త సత్యం మృతదేహం లభ్యం.మరొకరి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు చేపట్టారు.ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడులో పొంగిన వాగురామచంద్రపురం, కొత్త వెంకటగిరికి రాకపోకలు బంద్‌వైరా మండలం వల్లపురం దగ్గర వాగు ఉధృతిపాలడుగు, వల్లపురం గ్రామాలకు నిలిచిన రాకపోకలువరదలతో నీట మునిగిన పంటపొలాలు.తెలంగాణలో 11 జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్ అలర్ట్ఆదిలాబాద్, భద్రాద్రి, భూపాలపల్లి, కామారెడ్డికొమురంభీం, మంచిర్యాల, నిజామాబాద్, పెద్దపల్లి..మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వరదముప్పు పొంచివున్నట్లు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తెలంగాణలో మరో రెండు రోజులపాటు వర్షాలుఈరోజు, రేపు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలుతెలంగాణలో 10 జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్ అలర్ట్ఆదిలాబాద్, భద్రాద్రి, భూపాలపల్లి, కామారెడ్డి..కొమురం భీం, మెదక్, నిర్మల్, నిజామాబాద్.. సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ఆకస్మిక వరదలుతెలంగాణలోని 20 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై నిరంతర సమీక్ష



హైదరాబాద్ ఆగస్టు 28.రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, వరద పరిస్థితులు, సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కొద్ది సమయంలోనే ముఖ్యంగా మెదక్, కామారెడ్డి ఆదిలాబాద్ జిల్లాల్లో కనీవినీ ఎరుగని రీతిలో వర్షపాతం నమోదైందన్నారు. అయినా కూడా ప్రాణ నష్టం, ఆస్తినష్టం వీలైనంత మేరకు తగ్గించేలా చర్యలు తీసుకున్నామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి సూచనల మేరకు బుధవారం మధ్యహ్నాం నుంచే పరిస్థితిని సమీక్షించామని వెల్లడించారు. వరదల్లో చిక్కుకున్నవారికి డ్రోన్ల ద్వారా ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. సిరిసిల్ల జిల్లాలోని నర్మల గ్రామం వద్ద బుధవారం నాడు మానేరు వాగు వరదల్లో చిక్కుకున్న ఐదుగురిని హెలికాప్టర్ ద్వారా రక్షించామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వారం రోజుల క్రితమే కోటి రూపాయిల చొప్పున నిధులు విడుదల చేశామని, ప్రస్తుతం అతి భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న

**భారీగా నష్టపోయిన జిల్లాకు అదనంగా నిధులు**
**యుద్ధ ప్రాతిపదికన రవాణా సౌకర్యం పునరుద్దరణ**
**శవాలపై చిల్లర ఏరుకొనేలా బిఆర్ఎస్ వ్యవహారం**
**రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

జిల్లాలకు అదనంగా ఎన్ని నిధులైనా మంజూరు చేస్తామని తెలిపారు. భారీ వర్షాలతో స్థంభించిన జాతీయ రహదారితోపాటు పంచాయితీరాజ్, ఆర్ అండ్ బీ రోడ్లను క్లియర్ చేశామని, దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన తాత్కాలికంగా పునరుద్దరిస్తున్నామని తెలిపారు. పలు మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలకు రహదారి సౌకర్యాలు దెబ్బతిన్నాయని వీటిని వెంటనే పునరుద్దరించేలా ఆదేశించామన్నారు. జిల్లాల్లో రెవెన్యూ. పోలీసు యంత్రాంగం చిత్తశుద్దితో 24ఙ7 పనిచేస్తున్నాయని తెలిపారు. గురువారం నాడు విపత్తుల నిర్వహణా శాఖ అధికారులతో మంత్రిగారు సమీక్షించారు. అలాగే మెదక్ కామారెడ్డి సిరిసిల్ల నిర్మల్ జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వర్షాలు వరదలపై ఆయా జిల్లాల యంత్రాంగంతో నిరంతరం మానిటరింగ్ చేసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు. వర్షాలతో చనిపోయిన వారి కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో వర్ష బీభత్సం దృష్ట్యా ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు పని చేస్తున్నాయని, అవసరాన్ని బట్టి హెలికాప్టర్‌ల ద్వారా బాధితులను ఆదుకోవడానికి సిద్ధం చేశామని వివరించారు. కూలి పోయిన ఇండ్లు, నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మంత్రిగారు ప్రకటించారు. ఒక్క మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో కేవలం ఒక గంట వ్యవధిలో 700 మిల్లీమీటర్ల వర్షం కారణంగా నీటి వనరులు పూర్తిగా నిండిపోయాయని, వాటని నుంచి ఉధృతంగా నీరు బయటకు వెళ్లడంతో గట్లు దెబ్బతిని తీవ్ర నష్టాన్ని కలిగించిందని వివరించారు.మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని తండాలు మరీ ఎక్కువగా వర్ష బీభత్సానికి గురయ్యాయని, ఈ తండాలకు తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను వీలైనంత త్వరగా కల్పించేలా అధికారులను ఆదేశించామన్నారు. వర్షాల తర్వాత వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖకు సూచించామన్నారు. రాష్ట్రంలో ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే.. ప్రతిపక్షమైన బి.ఆర్. ఎస్ రాజకీయ లబ్దికోసం మాట్లాడడం సరికాదన్నారు. వారి పాలనలో వరదలొస్తే నాడు ఏం చేశారో.. నేడు ఏం జరుగుతుందో కళ్లకు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని అన్నారు. శవాల మీద చిల్లర ఏరుకునే వ్యవహారం చేయవద్దని, ఉపయుక్తమైన సలహాలు ఇస్తే స్వీకరించేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు.

# వానలే వానలు..




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది. నగరాలతో పాటు పట్టణాలు, గ్రామాలు జలమయం అయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాష్ట్రమంతా జనసంచారం స్తంభించిపోయింది. లోతట్టు

## కామారెడ్డిలో రికార్డు స్థాయి వర్షపాతం

ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరడంతో.. ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకున్నారు. పలు జిల్లాల్లో.. రహదారులపై నీరు చేరింది. మరోకొన్ని చోట్ల.. ప్రధాన రహదారులు వర్ష బీభత్సానికి కొట్టుకుపోయాయి. దీంతో పలు జిల్లాలకు రాకపోకలు నిలిపివేశారు అధికారులు. చెరువులు, వాగులు పొంగిపోర్లుతున్నాయి. రాష్ట్రంలో ఒక్కసారిగా కుంభవృష్టి చోటుచేసుకోవడంతో.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అలాగే.. హైదరాబాద్‌లో కూడా నిన్నటి నుంచి ఎడతెరిపి వర్షాలు కురుస్తున్నాయి. రహదారులన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు అన్ని చెరువులను తలపిస్తున్నాయి. నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానాకి నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరంలోని లింగంపల్లి, మియాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, నాంపల్లి, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, శామీర్‌పేట్ తదితర ప్రాంతాల్లో నిన్నటి నుంచి వర్షం కురుస్తోంది.

## స్వానిధి గడువు పెంపు, రూ. 12,328 కోట్లతో నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులు



న్యూ ఢిల్లీ ఆగస్టు 28 : కేంద్ర క్యాబినెట్ ఇవాళ ఢిల్లీలో సమావేశమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. నాలుగు కొత్త రైల్వే ప్రాజెక్టులు, అమెరికాతో వాణిజ్య వ్యవహారాలు, టారిఫ్‌లు, ఆర్థిక ప్రణాళికలపై కేంద్ర మంత్రి వర్గం దృష్టి సారించింది. మొత్తం మూడు గంటల పాటు ఈ సమావేశం జరిగింది.రూ. 12,328 కోట్ల ఖర్చుతో నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కచ్‌లోని దూర ప్రాంతాల కలయిక, పర్యాటకానికి ఊపిరినిచ్చేలా ఈ కొత్త ప్రాజెక్టులు చేపడుతున్నారు. రణ్ ఆఫ్ కచ్, హరప్పా స్థలం ధోలవిరా, కోటేశ్వర్ ఆలయం, నారాయణ సరోవర్, లాఖ్‌పట్ కోటకు రైలు సదుపాయం కల్పించ సంకల్పించారు. దీని ద్వారా ఈ ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో 251 లక్షల మానవ పని దినాల ఉపాధి కలుగుతుంది.ఈ ప్రాజెక్టుల వల్ల బొగ్గు, సిమెంట్, స్టీల్, కంటైనర్లు, ఎరువులు, వ్యవసాయ ఉత్పత్తులు, పెట్రోలియం ఉత్పత్తుల రవాణాకు పెద్ద మేలు జరుగుతుంది. లాజిస్టిక్ ఖర్చులు తగ్గుతాయి. పర్యావరణ హితం, ఊ2 ఉద్గారాల నియంత్రణ కలుగుతుంది. కర్ణాటక, తెలంగాణ, బిహార్, అసోం రాష్ట్రాలకు మల్టీ-ట్రాకింగ్ ద్వారా కనెక్టివిటీ పెంపు జరుగుతుంది. ఈ ప్రాజెక్టు వల్ల 13 జిల్లాలు లబ్ధి పొందుతాయి. 565 కిలోమీటర్ల కొత్త రైల్వే మార్గాల కలయిక జరుగుతుంది. ఈ ప్రాజెక్టుల ద్వారా 360 కోట్ల కిలోల ఊ2 తగ్గింపు జరుగుతుంది. ఇది 14 కోట్ల చెట్ల నాటిన దానికి సమానమైన ప్రయోజనం ఇస్తుంది.అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలపై చర్చ, తక్షణ చర్యలపై కేంద్ర క్యాబినెట్ చర్చించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం భారతీయ ఎగుమతులపై 50% టారిఫ్‌లు విధించిన నేపథ్యంలో, ఈ మీటింగ్‌లో దీని ప్రభావాలను అంచనా వేసి, తీసుకోవాల్సిన ప్రణాళికల్ని రూపొందించారు. అటు గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఇఖ) రంగానికి ప్రోత్సాహంపైనా చర్చించారు. మోదీ ఇటీవల గుజరాత్‌లో ప్రారంభోత్సవం చేసిన గురించి కూడా క్యాబినెట్ చర్చించింది. డిఫెన్స్, స్పేస్ రంగాల్లో ప్రగతి గురించి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా స్పేస్ మిషన్ విజయాన్ని ఈ మీటింగ్ లో స్వాగతించారు.ప్రధాన మంత్రి స్వనిధి యోజన పునర్వ్యవస్థీకరణ, విస్తరణ గురించి క్యాబినెట్ చర్చించింది. ఈ పథకాన్ని 31 మార్చి 2030 వరకు విస్తరించారు. మొత్తం బడ్జెట్: రూ. 7,332 కోట్లు. ఈ పథకం కింద 1.15 కోట్లకు పైగా స్ట్రీట్

## హైదరాబాద్ ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలి: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 28 : తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. భారత హోమ్ మంత్రిత్వ శాఖ దీనిపై మానిటరింగ్ చేస్తుందన్నారు. రాష్ట్రానికి అవసరమైన ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కేంద్రం అన్ని జిల్లాల వారీగా అందుబాటులో ఉంచిందని చెప్పారు. తాను ఎప్పటికప్పుడు కేంద్రానికి అన్ని విషయాలు చెప్తున్నానని, ఉత్తర తెలంగాణలోని చాలా జిల్లాల్లో జాతీయ రహదారులు దెబ్బతిన్నాయని కేంద్రమంత్రి చెప్పారు. 'పలుచోట్ల రైల్వే లైన్లు దెబ్బతిన్నాయి. వీటన్నిటి రెగ్యులర్ గా మరమత్తులు చేసేలా చూస్తున్నాం. మరో రెండు రోజులు భారీగా వర్షాలు ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ఉండాలి. హైదరాబాద్ ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యవస్తంగా ఉంది. వాటర్ వర్క్స్ డిపార్మెంట్ లో నిధులు లేనందున చిన్న చిన్న పనులు కూడా కావడం లేదు.' అని కిషన్ రెడ్డి అన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గోనాలి-కేటీఆర్

హైదరాబాద్.భారత రాష్ట్ర సమితి (ఃఖీూ) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో పార్టీ శ్రేణులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఇతర సీనియర్ నేతలతో కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, వరదలపై కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు, సహాయక చర్యల్లో పూర్తిగా విఫలమైందని ధ్వజం ఎత్తారు. కేటీఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వర్ష సూచన ఆధారంగా అనేక సూక్ష్మమైన అంశాలపై దృష్టి పెట్టేవాళ్ళం. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, విభాగాలతో నిరంతర సమన్వయం చేసుకుంటూ పనిచేసేవాళ్ళమని అన్నారు. దురదృష్టవశాత్తు, ఈ ప్రభుత్వం మనం స్పందించి ఒత్తిడి తీసుకువచ్చే వరకు కూడా పెద్దగా స్పందించడం లేదని అన్నారు.

IYYALATELANGANA
ఇయ్యాల తెలంగాణ
మన భాష – మన యాస

## సంపాదకీయం

### ప్రతి ఐదేళ్లలో 60 శాతం పెరుగుదల

బంగారం ధర మళ్లీ ఆల్‌టైమ్ గరిష్టానికి చేరువ అవుతోంది. బంగారం ధర ఆకాశమే హద్దుగా దూసుకుపోతోంది. గత ఇరవై ఏళ్లలో పసిడి ధరల వేగం చూస్తే మతిపోతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 2000వ సంవత్సరంలో రూ.4,400 ఉండగా.. 2005 నాటికి రూ.7 వేలకు పెరిగింది. 2010లో తులం బంగారం ధర రూ.18,500గా ఉండగా.. 2015 నాటికి రూ.26,300కి చేరుకుంది. 2020లో 10 గ్రాముల బంగారం ధర రూ.48,600గా ఉంది.ప్రస్తుతం తులం బంగారం ధర రూ.1,03,000గా ఉంది. పసిడి ప్రతి ఐదేళ్లకు సగటున 50 నుంచి 60 శాతం దాకా పెరుగుతూ ఛ్చింది. ఏడాదికి కనీసం 15 శాతం రేటు పెరుగుతోంది. నిజానికి కరోనా సమయంలో బంగారం ధర పెరిగినా.. తులం బంగారం రూ.లక్షకు చేరడానికి మరో పదేళ్లు పడుతుందని అప్పట్లో అంచనా వేశారు. కానీ ఆ అంచనాలన్నీ తప్పని నిరూపిస్తూ.. ఐదేళ్లు తిరక్కుండానే.. పుత్తడి రూ.లక్ష దాటి సామాన్యుల్ని బెదరగొడుతోంది.భౌగోళిక రాజకీయ అనిశ్చితుల తరుణంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడం బంగారం ధరల పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ ధరలు చూశాక అసలు బంగారం ఎలా కొనాలా అని సామాన్యులు బుర్రలు బద్దలు కొట్టుకుంటున్నారు. ఓవైపు పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. మరోవైపు పండగల సీజన్ ప్రారంభం కాబోతోంది. ఇలాంటి టైమ్ లో పసిడి అందుబాటులో లేకుండా పోవడం సామాన్యుడికి మింగుడుపడటం లేదు. తులం బంగారం రూ.లక్ష పెట్టి కొని కూతుళ్ల పెళ్లిళ్లు చేయడం మధ్యతరగతి తండ్రులకు తలకు మించిన భారంగా మారింది. కానీ భారతీయ సమాజంలో పెళ్లంటే.. బంగారం తప్పనిసరి. అలాంటి పసిడి కొనే పరిస్థితి లేకపోవడంతో.. చాలా కుటుంబాల ప్లాన్లు తల్లకిందులౌతున్నాయి. కొంతమంది ఇతరత్రా ఖర్చు?లు తగ్గించుకుని, మరికొంతమంది బడ్జెట్ ఇంకా పెంచుకుని ఏవో తంటాలు పుడుతున్నారు. కానీ మెజార్టీ మిడిల్ క్లాస్ తండ్రులు మాత్రం దేవుడిపైనే భారం వేసి నెట్టుకొస్తున్నారనే చెప్పాలి జూలై నెలలో కాస్త తగ్గుముఖం పట్టినట్టు అనిపించిన బంగారం ధరలు ఈ నెల మొదటి వారంలో ఊహించని విధంగా భారీ పెరుగుదలను నమోదు చేశాయి.భారతీయులకు బంగారు ఆభరణాలు అంటే ఎంత ఆసక్తి ఉంటుందో తెలిసిందే. ముఖ్యంగా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు, పండగల సమయాల్లో కచ్చితంగా గోల్డ్ జువెల్లరీ కొనుగోలు చేస్తుంటారు. ఆడపిల్ల పెళ్లి సమయంలో వారికి బంగారం పెడతారు. ఇది మన దగ్గర ఎప్పటినుంచో సంప్రదాయంగా ఉంది. ఇంకా ఏదైనా చిన్న పిల్లల ఫంక్షన్ల సమయాల్లో బంగారాన్నే గిఫ్ట్‌గా ఇస్తుంటారు. అంతటి డిమాండ్ ఉంటుంది. ఈ డిమాండ్ దృష్ట్యానే రేట్లు ఉంటాయి. ఇక ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగా బంగారానికి ఊహించని స్థాయిలో డిమాండ్ పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రేట్లు కూడా రికార్డు స్థాయి గరిష్టాలకు ఎగబాకుతున్నాయి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాలతో డాలర్ ప్రభావితం అవడం, యూఎస్ విధిస్తున్న సుంకాలు వెరసి బంగారం ధరలు పెరుగుతున్నాయి. సాధారణంగా డాలర్ బలం పుంజుకుంటే బంగారం ధరలు తగ్గుముఖం పడతాయి. ప్రపంచ విపణిలో బంగారం ధరలకు డాలర్ విలువకు మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. ప్రస్తుతం గ్లోబల్ ఉద్రిక్తతల మధ్య మార్పులకు లోనవుతున్న బంగారం ధరలు ప్రస్తుతం పెరుగుతున్నాయి.ట్రంప్ టారిఫ్ లు పలు దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదిపేశాయి. మార్కెట్లలో అనిశ్చితి రాజ్యమేలుతోంది. ఇలాంటి సంక్షోభ, సంక్లిష్ట సమయాల్లో బంగారం సురక్షిత పెట్టుబడి సాధనంగా ఉంటుంది. తద్వారా పెట్టుబడిదారులు ఇటువైపు మొగ్గుచూపుతారు. దీంతో రేట్లు కూడా పెరుగుతుంటాయి. భారత్ సహా పలు దేశాలపై ట్రంప్ పెద్ద మొత్తంలో దిగుమతి సుంకాల్ని విధించారు. గోల్డ్ రేటు భారీగా పెరగ్గా.. మళ్లీ రష్యా చమురు వివాదం పరిష్కారం అయ్యే వరకు భారత్‌తో చర్చలేం ఉండవని ట్రంప్ చేసిన ఒక్క ప్రకటనతో బంగారం రేట్లు మళ్లీ భారీగా పుంజుకున్నాయి. ఆల్ టైమ్ హైని నమోదు చేశాయి.అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలు, డాలర్ విలువ క్షీణించడం వంటివి కూడా పసిడి వైపు పెట్టుబడులు మళ్లడానికి కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు దిగుతుండడంతో మరోసారి వాణిజ్య యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇవి బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయి. ఇప్పటివరకు పన్ను మినహాయింపు కింద ఉన్న స్విట్జర్లాండ్ బంగారంపై కొత్త టారిఫ్ వల్ల ప్రపంచ పసిడి మార్కెట్లో సరఫరా దెబ్బతినే అవకాశం ఉంది. ప్రధానంగా అమెరికా జాబ్ మార్కెట్ బలహీనత, ఫెడ్ వడ్డీ రేట్ల కోత ప్రభావం బంగారంపై డైరక్ట్ గా పడుతోంది.మన దేశంలో కేవలం నగల కోసమే కాకుండా బంగారాన్ని పెట్టుబడిగా చూసే ధోరణి కూడా పెరిగింది. మన దగ్గర పెట్టుబడి మార్గాల విషయానికొస్తే బంగారంతో పాటు భూమి, ఫిక్స్ డ్ డిపాజిట్లున్నాయి. ఎక్కువ మంది భారతీయుల దృష్టిలో ఉన్న పెట్టుబడి ఆప్షన్లు ఇవే. కాకపోతే బంగారం, ఫిక్స్ డ్ డిపాజిట్ల కంటే భూమిపై పెట్టిన పెట్టుబడికే ఎక్కువ ప్రతిఫలం వస్తుందని గణాంకాలు చెబుతున్నాయి. పాతికేళ్ల క్రితం 10 గ్రాముల బంగారం ధర రూ.4 వేలు. అదే ఇప్పుడు 10 గ్రాముల బంగారం ధర రూ.1,04.000. అంటే 2000వ సంవత్సరంలో 25 తులాలు బంగారం కొనుంటే.. ఇప్పుడు పాతిక లక్షల రూపాయలు అవుతాయి. అదే 2000వ సంవత్సరంలో రూ. లక్ష పెట్టి భూమి కొంటే.. అదిప్పుడు రూ. కోటి అవుతుంది. అదే పాతికేళ్ల క్రితం రూ.లక్ష ఫిక్స్ డ్ డిపాజిట్ చేస్తే.. ఇప్పుడు రూ.16 లక్షలు అవుతుంది. ఇక్కడ ఫిక్స్ డ్ డిపాజిట్ కంటే బంగారంపై ఎక్కువ ప్రతిఫలం వస్తోంది.

# తెలంగాణను వీడని వానలు



తెలంగాణ : అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీగా కురిసిన వర్షాలు ఉమ్మడి మెదక్ జిల్లాను అతలాకుతలం చేశాయి. సిద్ధిపేట జిల్లా వర్గల్ మండలం గౌరారంలో అత్యధికంగా 23.5 సెంటిమీటర్ల వర్షం కురిసింది. కుండపోత వర్షానికి గౌరారంలో ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వర్గల్, ములుగు, గజ్వేల్ ప్రాంతాల్లో చెరువు కుంటలు పొంగి పొరడడంతో వర్షం నీరు రహదారులపై చేరి రాకపోకలకు కొంతసేపు ఇబ్బంది ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లోని పంటపొలాలు పూర్తిగా నీటమునిగాయి. వాగుల ఉద్ధృతికి పలుచోట్ల రహదారులు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. కరీంనగర్‌నీట మునిగిన 200 ఎకరాల పంటదుబ్బాక మండలంలోని కూడవెల్లి వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. గజ్వేల్ శివారులోని హల్దీ వాగు ఉప్పొంగుతోంది. శివ్వంపేట మండలం పాంబండ వద్ద నిర్మించిన రహదారి కొట్టుకుపోయింది. హల్దీ ప్రాజెక్టు ఉద్ధృతితో కొప్పులపల్లి-హకీంపేట మధ్య రాకపోకలకు అంతరాయం

**రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు**
**అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు**
**నీట మునిగిన 200 ఎకరాల పంట**
**సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం**
**నదిలో చిక్కుకున్న గొర్రెలను కాపాడిన ఎన్డీఆర్ఎఫ్**

ఏర్పడింది. నర్సాపూర్ మండలం కాజీపేట గ్రామంలోని మోతుకులకుంటకు భారీగా వరద చేరగా అధికారులు గండికొట్టి నీటిని దిగువకి విడుదల చేస్తున్నారు. శివ్వంపేట, నరసాపురం మండలంలో చెరువులు, కుంటలు అలుగులు పోస్తున్నాయి. అల్లాదుర్గంలో బట్టికుంట చెరువు కట్ట తెగడంతో దాదాపు 200 ఎకరాల్లో పంటనీట మునిగింది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం దాతర్‌పల్లిలో కట్టు కాల్వ తెగిగ్రామం నుంచి వర్షపునీరు ప్రవహించింది. తూప్రాన్‌లో పలు కాలనీలు జలమయం అయ్యాయి. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వాసర్ వాగులో వరద ఉధృతికి కారు కొట్టుకు పోయింది. అందులో ప్రయాణిస్తున్న వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు.సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. మేడ్చల్ నుంచి గౌడవెల్లి రోడ్డుపై వాగు ఉధృతికి రాకపోకలు నిలిచిపోయాయి. మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రి వద్ద వాగు ఉదృతంగా ప్రవహిస్తోంది. ప్రజలు ఎవరూ అటు వైపు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. లక్ష్మాపూర్ అలుగు పారి ఉదృతంగా ప్రవహిస్తోంది. పోలీసులు వాగుల వద్దకు వెళ్లవద్దని హెచ్చరించారు. నారాయణపేట జిల్లాలో కురుస్తున్న వర్షాలకి, వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. కొండారెడ్డిపల్లి చెరువు మత్తడి పోస్తోంది. జిల్లా కేంద్రంలోని వాగు ఉద్ధృతికి ఊట్కూరు మండలంలోని అమీన్ పూర్, పగిడిమారి గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ములుగు జిల్లావ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు మంగపేటలోని రోడ్లు, పలు కాలనీలు జలమయమయ్యాయి. మంచిర్యాలలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. జోరువానలకు సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది.సురక్షిత ప్రాంతాలకు తరలింపు : ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు ముంచెత్తాయి. ఏజెన్సీ మండలాలు వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయిలో వర్షాలు దంచికొట్టాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షం కారణంగా బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. భూపాలపల్లి సింగరేణి డివిజన్ లోని కాకతీయ ఖని-2, 3 ఉపరితల గనుల్లో ఒక షిఫ్టు నడిచే పరిస్థితి లేక బొగ్గును తరలించే వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఎగువ నుంచి వస్తున్న వరదతో బొగత ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ఏటూరునాగారం-కమలాపూరం మధ్య జీడివాగు ఉద్ధృతి పెరిగింది. పలు చోట్ల ఇళ్లలోకి భారీగా నీరు చేరడంతో వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భారీ వర్షాలకు తాడ్వాయిలో మహిళ మృతి చెందింది. వరద బాధిత ప్రాంతాలతో పాటు మేడారంలో జంపన్నవాగు, రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరి వరద ఉద్ధృతిని మంత్రి సీతక్క పరిశీలించారు.

# విజయ్ ను చుట్టుముడుతున్న కేసులు

చెన్నై, ఆగస్టు 28, (న్యూస్ పల్స్) తమిళనాడు భవిష్యత్తును సమూలంగా మార్చడానికి రాజకీయాల్లోకి వచ్చారు టీవీకే అధినేత విజయ్. తమిళ చిత్ర పరిశ్రమలో సుప్రసిద్ధ నటుడిగా విజయ్ కి పేరుంది. రజనీకాంత్ తర్వాత ఆ స్థాయిలో అతనికి అభిమానుల ప్రోత్సాహం ఉంది. అందువల్లే అతడు టీవీకే పేరుతో ఒక పార్టీని ఏర్పాటు చేశాడు. గతంలో ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించిన అతడు.. ఇటీవల మానాడు పేరుతో మధురైలో భారీ సభను నిర్వహించాడు. ఈ సభకు భారీ ఎత్తున జనం వచ్చారు. సోషల్ మీడియా, మీడియాలో టీవీకే బహిరంగ సభ సరికొత్త రికార్డులు నెలకొల్పింది.. రికార్డు స్థాయిలో విజయ్ ప్రసంగాన్ని నెటిజన్లు వీక్షించారు.మధురై లో నిర్వహించిన మానాడు సభలో విజయ్ చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో అనేక వివాదాలకు కారణమయ్యాయి. అధికార డిఎంకె, అన్నా డీఎంకే, బిజెపి నాయకులు విజయ్ తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ చేసిన వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు కూడా విజయ్ ని విమర్శిస్తున్నారు. ఏమాత్రం అనుభవం లేకుండా అడ్డగోలుగా అలాంటి వ్యాఖ్యలు ఎలా చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉండగానే విజయ్ పై తమిళనాడులో కేసు నమోదు అయింది. మధురై లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్న క్రమంలో.. విజయ్ అభిమానులకు అభివాదం చేస్తుండగా.. కొంతమంది విజయ్ వద్దకు వచ్చారు. బౌన్సర్లు వారిపై దాడి చేసి కిందికి తోసి వేశారు. అందులో ఒక అభిమాని కిందపడ్డాడు. అతడికి గాయాలయ్యాయి. ఈ క్రమంలో శరత్ కుమార్ అనే అభిమాని పోలీస్ స్టేషన్లో టీవీకే అధినేతకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు అయింది. బౌన్సర్లపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారు.ఇటీవల కేంద్రం ఒక చట్టం తీసుకొచ్చింది. కేసులు ఉన్నవాళ్లు పదవుల్లో కొనసాగే అవకాశం లేదని ఆ చట్టం ఉద్దేశం. దీనిని కేంద్ర హోం శాఖ మంత్రి ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టారు. దీనిపై విపక్ష నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇలాంటి చట్టం వచ్చిన నేపథ్యంలో విజయ్ పై కేసు నమోదు కావడం సంచలనం కలిగిస్తోంది. ఒకవేళ ఇటువంటి కేసులు ఇలా నమోదు అవుతూ ఉంటే విజయ్ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంలో పడుతుందని విశ్లేషకులు అంటున్నారు. మరికొందరేమో ఇలాంటి కేసులు ఆయన రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేయలేవని.. ఇవన్నీ సర్వ సాధారణమని పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ విజయ్ మీద కేసు నమోదు కావడం పట్ల ఆయన అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇదంతా కుట్ర అని చెబుతున్నారు. వీటన్నింటిని విజయ్ చేదించుకొని బయటపడతారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# ఇప్పుడు చైనాపై పడుతున్న ట్రంప్



న్యూఢిల్లీ, ఆగస్టు 28, (న్యూస్ పల్స్)అమెరికాను అగ్రస్థానంలో నిలిపేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై సుంకాలు విధిస్తున్నారు. ఇప్పటికే చాలా దేశాలపై సుంకాల మోతమోగించారు. భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారు. ఇక ఇప్పుడు చైనాపై పడ్డడు ట్రంప్. చైనా ప్రపంచ రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ ఉత్పత్తిలో సుమారు 90% వాటాను నియంత్రిస్తుంది. ఈ మ్యాగ్నెట్స్ ఆటోమోటివ్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ వంటి కీలక పరిశ్రమలకు అత్యవసరం. అమెరికా వంటి దేశాలు ఈ సరఫరాపై ఎక్కువగా ఆధారపడుతున్నాయి, ఇది చైనాకు వాణిజ్య చర్చల్లో బలమైన పైచేయిని ఇస్తుంది. చైనా రేర్ ఎర్త్ ఎగుమతులపై నియంత్రణలను కఠినం చేసింది, దీనిని అమెరికా టారిఫ్‌లకు ప్రతీకారంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ట్రంప్ 200% టారిఫ్ విధిస్తామని హెచ్చరించారు.ట్రంప్ హెచ్చరికను చైనాపై ఒత్తిడి తెచ్చే వ్యూహంగా చూడవచ్చు. 'మాకు మ్యాగ్నెట్స్ ఇవ్వకపోతే 200% టారిఫ్ విధిస్తాం' అని ఆయన పేర్కొన్నారు, అయితే 'ఈ సమస్య రాదని భావిస్తున్నాం' అని సమస్యను తగ్గించే ప్రయత్నం కూడా చేశారు. గట్టి హెచ్చరికలతో ఒత్తిడి చేయడం, అదే సమయంలో చర్చలకు తలుపులు తెరిచి ఉంచడం ట్రంప్‌కు అలవాటైంది. బీజింగ్‌లోని ఓ థింక్‌ట్యాంక్ అధ్యక్షుడు హెన్రీ వాంగ్ ఈ హెచ్చరికలను 'బ్లఫింగ్'గా అభివర్ణించారు, ట్రంప్ చర్చలను ముందుకు తీసుకెళ్లేందుకు పెద్దగా మాట్లాడుతున్నారని సూచించారు. 2025 ఆరంభంలో అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. రెండు దేశాలు ఒకదానిపై ఒకటి మూడంకెల టారిఫ్‌లను విధించాయి, జూన్5లో లండన్‌లో జరిగిన చర్చల్లో టారిఫ్‌లను తగ్గించేందుకు ఒప్పందం కుదిరింది, అమెరికా టారిఫ్‌లను 55%కి, చైనా 10%కి తగ్గించింది. ఈ ఒప్పందం నవంబర్ 10 వరకు కొనసాగనుంది, అయితే రేర్ ఎర్త్ సరఫరా నియంత్రణలపై వివాదం ఇంకా కొనసాగుతోంది.చైనా ఇప్పటివరకు ట్రంప్ హెచ్చరికలపై స్పష్టమైన స్పందన ఇవ్వలేదు. జూన్ 2025లో జరిగిన ఒప్పందంలో భాగంగా, చైనా ఆరు నెలలపాటు రేర్ ఎర్త్ ఎగుమతులపై నియంత్రణలను సడలించింది, అయితే సైనిక అవసరాలకు కావాల్సిన కొన్ని ప్రత్యేక రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్‌పై ఎగుమతి ఆంక్షలను కొనసాగిస్తోంది. ఈ విషయంలో చైనా తన ఆధిపత్యాన్ని ఆయుధంగా ఉపయోగిస్తోందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. చైనా వ్యూహం దీర్ఘకాలంలో అమెరికా, దాని మిత్ర దేశాలను ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. దీంతో చైనాపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు అమెరికా ఇప్పటికే కొన్ని చర్యలు చేపట్టింది. ఆస్ట్రేలియా, సౌదీ అరేబియా వంటి దేశాలతో సహకారం ద్వారా రేర్ ఎర్త్ సరఫరాను బలోపేతం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అమెరికాలోని ఎంపీ మెటీరియల్స్ వంటి కంపెనీలు స్థానిక ఉత్పత్తిని పెంచేందుకు పెట్టుబడులు పెడుతున్నాయి,మొత్తంగా మొన్నటి వరకు భారత్‌పై భారీగా సుంకాలు విదించిన ట్రంప్.. ఇప్పుడు చైనాను బెదిరిస్తున్నారు.

## ఆర్చరీ ఛాంపియన్ చికితకు ఘన స్వాగతం

కెనడాలోని విన్నిపెగ్‌లో జరిగిన టోర్నమెంట్‌లో ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో ఇండియా తరఫున చరిత్ర సృష్టించిన తెలంగాణ ముద్దుబిడ్డ చికిత..అభినందించిన క్రీడ శాఖా మంత్రి వాకిటి శ్రీహరి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి...పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత తానిపర్తి...ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో అండర్-21 మహిళల విభాగంలో స్వర్ణ పతకం సాధించిన చికిత...విశ్వవేదికలపైనే దేశ పతాకాన్ని రెపరెపలాడిస్తున్న చికిత కు ఘన స్వాగతం పలికిన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి , స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్...శంషాబాద్ ఎయిర్ పోర్టు వద్ద పెద్ద ఎత్తున స్వాగతం పలికిన క్రీడాకారులు...

## రెవెన్యూ శాఖా డిప్యూటీ సెక్రటరీ ని కలిసిన ప్రముఖులు



హైదరాబాద్, ఆగస్టు 28 (ఇయ్యాల తెలంగాణ) : హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ శాఖా డిప్యూటీ సెక్రటరీ జి. సురేష్ ను పలు కుల సంఘాల పెద్దలు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఇతర ప్రతినిధులు గురువారం ఆయన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. టి.జి.ఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్, తెలంగాణ ఎస్సీ/ఎస్టీ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ శివకుమార్,సంత్ రవిదాస్ తెలంగాణ రాష్ట్ర ప్రచార అధ్యక్షులు ఆకెపోగు ప్రమోద్ మహరాజ్, టీ.జీ.ఓ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణ యాదవ్,డి.జి.ఓ నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు కిషన్ తో పాటు ఛత్రిపల్లి ధర్మేందర్, శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్ నగర్ ఇన్స్పెక్టర్ కు వినాయక ప్రతిమ బహుకరణ




హైదరాబాద్, ఆగస్టు 28 (ఇయ్యాల తెలంగాణ) : ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఎస్సార్ నగర్ ఇన్స్పెక్టర్ కు నవధాన్యాల వినాయకుడిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దళిత రత్న పొలిమేర సంతోష్ కుమార్ మాదిగ, ప్రసాద్ మాదిగ, నారాయణ మాదిగ,రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సార్ నగర్ సీఐ ని శాలువాతో సత్కరించారు. అనంతరం ఎం.ఆర్.పి. ఎస్ హైదరాబాద్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నవగ్రహ వినాయక ప్రతిమను సీఐ కి అందజేశారు.

**పాండురంగ ఆర్కేట్ లో ఏర్పాటు చేసిన వినాయకుని దర్శించుకున్న నేతలు**

నిజామాబాద్, ఆగస్టు 28 (ఇయ్యాల తెలంగాణ) : నిజాంపేట్ బండారి లేఔట్ లో పాండురంగ ఆర్కేట్ లో ఏర్పాటు చేసిన వినాయకుడిని గురువారం పలువురు నేతలు , భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నిజాంపేట్ బిజెపి ఓ బి సి అధ్యక్షులు పి. వెంకటేశ్వర ముదిరాజ్ గణనాథుని దర్శించుకున్నారు. నిజాంపేట్ బీజేపీ మహిళా నాయకులు అనేకమంది భక్తులు పెద్ద సంఖ్యలో వినాయకుడి దర్శించుకున్నారు.

ఇయ్యాల తెలంగాణ



# ఓట్ చోరీ... సీట్ చోరీ...

కరీంనగర్, ఆగస్టు 28 (న్యూస్ పల్స్) వ్యవహరించిన తీరు హాట్ టాపిక్ అయ్యింది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్ చేపట్టిన కాంగ్రెస్ జనహిత యాత్ర చొప్పదండిలో జరిగింది. యాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చిందని పార్టీ నేతలు కూడా ఖుషీగా ఉన్నారు. అంతా సాఫీగా సాగిందని హస్తం పార్టీ రాష్ట్ర నేతలు సంబరపడుతున్న టైంలో.. జీవన్‌రెడ్డి ఎపిసోడ్‌తో అంతా రివర్స్ అయినట్టు ఫీలవుతున్నారట. టూర్ ప్రోగ్రామ్‌లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నేతలు తాజా స్థితిగతులు ప్రతిపక్షాల పరిస్థితిని చెప్పగా.. జగిత్యాల నేతలు మాత్రం ఆత్మస్తుతి- పరనింద అన్నట్టుగా జీవన్‌రెడ్డిని పొగుడుతూ? మిగతా వాళ్ళను విమర్శిస్తూ మాట్లాడారు. వారిని సముదాయించి సమావేశాన్ని ముగించి బయటకు వెళుతున్న టైంలో.. జీవన్‌రెడ్డి సహా జగిత్యాల కార్యకర్తలు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను రౌండప్ చేసి.. తమకు అన్యాయం జరిగిందని నిలదీశారట. అక్కడితో ఆగకుండా.. మీరు ఓట్ చోరీ గురించి మాట్లాడుతున్నారు, జగిత్యాలలో అసలు సీట్ చోరీ జరిగిందనే మాటేంటని నిలదీయడంతో పీసీసీ అధ్యక్షుడు షాకైనట్టు సమాచారం.పక్కనే ఉన్న జీవన్‌రెడ్డి కూడా కార్యకర్తలను వారించాల్సిందిబోయి.. వారిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారట. జెండాలు మోసిన మేము అన్యాయం అవుతున్నామని అనడంతో మరింత రెచ్చిపోయారు కార్యకర్తలు.. ఈలోగా ఇతర నేతలు కలగజేసుకున్నా అప్పటికే జరగాల్సింది జరిగిపోయింది? జీవన్‌రెడ్డి అనుచరుల సీట్ చోరీ వ్యాఖ్యలు ప్రతిపక్షానికి ఆయుధంగా మారాయి. మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని టార్గెట్ చేసిన మహేష్ గౌడ్‌కు సొంత పార్టీ నేతల వల్ల సెల్ఫ్ గోల్ చేసుకున్నట్టయిందట. అటు బండి కూడా అదే కామెంట్‌ను బేస్ చేసుకుని పీసీసీ అధ్యక్షుడి మీద అటాక్ చేశారు. దీంతో తమ యాత్ర బాగా జరిగిందన్న సంతోషం లేకుండా చేశఆరంటూ.. జీవన్‌రెడ్డి మీద రగిలిపోతున్నారట రాష్ట్ర కాంగ్రెస్ నేతలు. అయితే జీవన్‌రెడ్డికి ఇలా సొంత పార్టీని ఇరుకున పెట్టడం కొత్తేమీ కాదు.. ఓ రెండు నెలలు మౌనంగా ఉండటం.. ఉన్నట్టుండి? ఒక్కసారిగా ఏదో బాంబు పేల్చడం కామన్‌గా మారిందట పెద్దాయనకు. ఈ మధ్య వీలుచిక్కిన ప్రతీసారీ తన అసంతృప్తిని వెళ్లగక్కుతూ.. నా ఉనికిని గుర్తించండి అన్నట్టుగా అధిష్టానానికి సంకేతాలు ఇస్తున్నారట.సూపర్ సీనియర్ నేతగా పేరున్న జీవన్‌రెడ్డే ఇప్పుడు పార్టీకి తట్టుకోలేని తలనొప్పిగా మారారని చెవులు కొరుక్కుంటున్నారట పార్టీ నాయకులు. అసలే పెద్దమనిషి అప్పట్లో ఎమ్మెల్సీ కాబట్టి పార్టీ నేతలు కూడా మొదట్లో సీరియస్‌గా తీసుకుని పెద్దలు జీవన్‌రెడ్డి గారు అంటూ బుజ్జగింపుల పర్వం స్టార్ట్ చేసి ఆయనకు ఏదో ఒక ప్రామిస్ చేసి కూల్ చేసేవారు. రాను రాను అదే అలవాటుగా మారిపోవడంతో.. కాంగ్రెస్ ముఖ్యులు కూడా లైట్ తీసుకుంటున్నట్టు సమాచారం. దీంతో బహిరంగంగానే ఆక్రోశాన్ని వెల్లగక్కుతున్నారన్న చర్చ జరుగుతోంది. అన్ని విషయాల్లోనూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కే ప్రాధాన్యత దక్కుతుండటంతో ఏం చేయాలంటూ.. దీర్ఘాలోచనలో పడ్డారట జీవన్‌రెడ్డి. అలా వచ్చిన ఆలోచనల నుంచే ఇలా రాష్ట్ర నేతలను ఇరుకున పెట్టాలనే ప్రణాళికలు అమలు చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది జగిత్యాలలో.రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఫిరాయింపులపై ఓవైపు హాట్‌హాట్‌గా చర్చ సాగుతున్న తరుణంలో ఈ ఎపిసోడ్ ఎటు దారితీస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అటు లోకల్ బాడీస్ ఎన్నికలకు సిద్ధమవుతున్న క్రమంలో? నియోజకవర్గంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై అప్పర్ హ్యాండ్ సాధించేందుకు కూడా జీవన్‌రెడ్డి కొత్త ప్రణాళికలను సిద్దం చేసుకున్నారట. అందులో భాగంగానే సమావేశంలో దృష్టిని తనవైపు మళ్లించుకునేందుకు కార్యకర్తలను ఇలా ప్రయోగించినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. సమావేశానికి ఎమ్మెల్యే సంజయ్ దూరంగా ఉన్న విషయాన్ని అడ్వాంటేజ్‌గా తీసుకుని ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపేందుకు? ఇటు పార్టీలో తనకు ఫాలోయింగ్ ఉందని చెప్పేందుకు ఈ వేదికను వాడుకున్నట్టు చెప్పుకుంటున్నారు. కానీ.. జీవన్‌రెడ్డి తీరుపై రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జ్, పీసీసీ ఛీఫ్ గుర్రుగా ఉన్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయట.. ఆయన జగిత్యాలలో రాజేసిన మంటలు చల్లార్చేందుకు పార్టీ పెద్దలు ఎలా వ్యవహరిస్తారనేది ఆసక్తిగా మారింది.

## నేడు గ్రేట్ పాప్ సింగర్ మైకల్ జాక్సన్ జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

మైకల్ జోసెఫ్ జాక్సన్ అమెరికాకు చెందిన ఒక ప్రముఖ సంగీత కళాకారుడు. ఇతను ఆగస్టు 29 , 1958న జన్మించారు.ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడుపోయిన ఆల్బం "త్రిల్లర్" జాక్సన్ పాడినది. పది సంవత్సరాల వయసులో తన అన్నతమ్ముళ్ళతో కలిసి పాడటం ఆరంభించిన జాక్సన్, నలభై ఏళ్ళకు పైగా సంగీత ప్రపంచంలో ఒక భాగంగా ఉన్నాడు. 1970 ప్రాంతంలో జాక్సన్ పాప్ సంగీతాన్ని స్వాధీనం చేసుకున్నాడు. అమెరికాలోని శ్వేతజాతీయుల మద్దతు పొందిన మొదటి నల్ల జాతి సంగీత కళాకారుడు జాక్సన్.జాక్సన్ మొత్తం 13 గ్రామీ అవార్డులు గెలుచుకున్నాడు. 8 ఒకే రాత్రి 1984 లో గెలుచుకున్నాడు. జాక్సన్ పాడిన పాటలలో 13 పాటలు అమెరికాలో నంబర్ 1 గా నిలిచాయి. ప్రపంచ మొత్తంలో జాక్సన్ సీడీలు 750 మిలియన్ కాపీలు అమ్ముడుపోయినట్లు ఓ అంచనా. జాక్సన్ యుఎస్300మిలియన్ల దానధర్మాలు చేసాడు.కాని జాక్సన్ జీవితం వివాదాలతో కూడినది. 1990 నుండి జాక్సన్ ప్రజా సమ్మతి క్రమేణా కోల్పోతూ వచ్చాడు. 1988 నుండి 2005 వరకు జాక్సన్ తన నెవెర్‌లాండ్ రాంచ్లో ఉన్నాడు. అక్కడ ఒక జూ, అమ్యూజ్‌మెంట్ పార్క్ కట్టించాడు. కేన్సర్ వంటి వ్యాధులు వచ్చిన పిల్లలను అక్కడికి అనుమతించేవాడు. 11 ఫిబ్రవరి 2008 నాడు జాక్సన్ త్రిల్లర్ 25 అనే కొత్త ఆల్బం విడుదల చేసాడు. పాప్ రాజు జూన్ 25, 2009 న కార్డియాక్ అరెస్ట్ తరువాత ఊహించని విధంగా కన్నుమూశారు. అతని ఆకస్మిక మరియు విషాద మరణం మిలియన్ల మంది అతని మరణానికి సంతాపం ప్రకటించడంతో ప్రపంచవ్యాప్తంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.



## వరదలతో నీట మునిగిన మూడెకరాల వరి పంట



హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కుండపోత వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు నిండిపోయి పొంగిపొర్లుతుండటంతో జనజీవనం ఎక్కడికక్కడ స్తంభించిపోయి రాకపోకలు నిలిచిపోయాయి. ఇక భారీ వర్షాలకు మెదక్ జిల్లాలోని నర్సాపూర్ పట్టణంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటలు పూర్తిగా నిండి అలుగులు దుంకుతున్నాయి.భారీ వర్షాలకు నర్సాపూర్ మండలపరిధిలోని లింగాపూర్ శివారులోని 79, 80, 81, 82 సర్వే నెంబర్లలో గల వరి పంట పూర్తిగా నీట మునిగింది. గొల్లపల్లి గ్రామ సమీపంలోని నాగల చెరువుపై భాగంలో ఈ పొలం ఉండడంతో చెరువులోకి వచ్చిన విపరీతమైన వరదతో పై భాగంలోని పంట పూర్తిగా నీట మునిగింది. పంట నీట మునగడంతో భారీగా నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు ఆర్థిక సహాయం అందజేసి తమను ఆదుకోవాలని రైతులు కోరారు.కాగా జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించిన వాతావరణ శాఖ ఈ రెండు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిందని తెలిసిందే. అదేవిధంగా హన్మకొండ, కామారెడ్డి, కరీంనగర్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, నిర్మల్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం, ఖమ్మం, కుమ్రంభీం ఆసిఫాబాద్, మహబూబ్‌బాద్, ములుగు, నల్గొండ, రంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## రాష్ట్రంలో కరువు పారద్రోలిన ప్రాజెక్టు కాళేశ్వరం : ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్ : రాష్ట్రంలో కరువు పారద్రోలిన ప్రాజెక్టు కాళేశ్వరం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్, బీజేపీ అందరూ కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, ముఠా గోపాల్‌తో కలిసి వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి వాస్తవాలు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీపై ఉంది. బనకచర్ల, అనుసంధానం పేరిట ఏపీ, కేంద్రం తెలంగాణ హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టు వాస్తవాలు ప్రజలకు తెలవాల్సిన అవసరం ఉంది. ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదని అంటున్నారు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన



తర్వాత కూడా దాదాపు 20 లక్షల ఎకరాలకు సాగునీరు అందింది. కేవలం రెండు పిల్లర్లు కుంగితే కాళేశ్వరం కుంగిపోయిందని అంటున్నారు. భారీ వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ ఆనకట్ట నిలబడింది, కావాలంటే అక్కడకు వెళ్లి చూద్దామని అధికార పార్టీ నేతలకు వేముల ప్రశాంత్ రెడ్డి సూచించారు.జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సీల్డ్ కవర్‌లో ఉండగానే ఏదో జరిగిందని పీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతున్నారు. నివేదికను తప్పుపడుతున్నాం, సెక్షన్ 8బీ ప్రకారం వివరణ కోరలేదు, న్యాయస్థానంలో పోరాడుతున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంశాలు, ప్రయోజనాలను వివరించాల్సిన అవసరం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆధారాలు, గణాంకాలు, సాంకేతిక అంశాలతో ప్రజెంటేషన్ ఇచ్చేందుకు అవకాశం ఇవ్వాలని సభాపతిని అడిగాం. సభాపతి అందుబాటులో లేరు, కార్యదర్శి తీసుకోవడం లేదు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు శాసన సభాపతి అవకాశం ఇస్తారని కోరుతున్నాం. పీపీటీకి అవకాశం ఇవ్వకపోతే పక్షపాతంగా వ్యవహరిస్తున్నట్లు భావించాల్సి వస్తుంది. నిజానిజాలు సమగ్రంగా వివరించేందుకు పీపీటీకి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం. సభాపతి సమయం ఇస్తే రేపు అయినా కలిసి వినతిపత్రం అందిస్తాం అని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉప్పొంగిన ఎదులాపురం చెరువు.. కాలనీలను ముంచెత్తిన వరద నీరు



ఖమ్మం రూరల్, ఆగస్టు 28 : గడిచిన రెండు రోజులుగా ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అనేక గ్రామాల్లో చెరువులు అలుగులు పోస్తున్నాయి. దీంతో పంట పొలాల్లోకి వరద నీరు వచ్చి చేరింది. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం చెరువు పొంగి ప్రవహించడంతో ఆ ప్రభావం చెరువు దిగువన ఉన్న పలు కాలనీలపై పడింది. బుధవారం రాత్రి ఆకస్మికంగా వరద పెరగడంతో వరంగల్ క్రాస్ రోడ్డు సమీపంలోని శ్రీరామ్ నగర్, అయోధ్య నగర్ కాలనీలకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఒక్కసారిగా ఇండ్లను వరద నీరు చుట్టుముట్టడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అప్పటికే రాత్రి కావడంతో సహాయక చర్యలకు కొంత ఇబ్బంది ఏర్పడింది. స్థానిక నేతలు కొందరు సకాలంలో స్పందించి జేసీబీల సహాయంతో కాలువను తవ్వించి నీటిని బయటకు పంపే ప్రయత్నం చేశారు.గురువారం ఉదయం వరకు సైతం కాలనీలలో వరద నీరు పొంగి ప్రవహించడంతో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. జేసీబీల సహాయంతో ఎక్కడికి అక్కడ గండ్లు కొట్టించి వరద నీటిని బయటకు పంపే ప్రయత్నం చేశారు. కాగా నెల రోజుల క్రితమే ఎదులాపురం చెరువుకు సంబంధించిన కాల్వ శుభ్రం పనులను మున్సిపాలిటీ చేపట్టింది. సుమారు రూ.10 లక్షల వ్యయంతో కాల్వ శుభ్రం చేసే పనులు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆరోపించారు. కాల్వ ఆక్రమణకు గురి కావడంతోనే ఇలాంటి పరిస్థితి వస్తుందని, ఇప్పటికైనా మున్సిపల్, సంబంధిత ఇరిగేషన్ అధికారులు దృష్టి సారించి లోతట్టు ప్రాంత ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి : బండ శ్రీశైలం

మునుగోడు, ఆగస్టు 28 : విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. గురువారం మునుగోడు కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట అమరవీరుల 25వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ పోరాట మృతవీరులు విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి, రామకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాల్లో అనేక రకాల సమస్యలు పేరుకు



పోయాయని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బలమైన ఉద్యమాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేశ్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్, యాస రాణి శ్రీను, కల్వలపల్లి గ్రామ కార్యదర్శి వంటెపాక అయోధ్య, డోలు దెబ్బ వ్యవస్థాపకుడు మాల్గా యాదయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : జడ్పీ సీఈఓ శోభారాణి

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 28 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని యాదాద్రి భువనగిరి జడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో గల కేజీబీవీ పాఠశాలను ఆమె సందర్శించారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ హౌసింగ్ పథకం లబ్ధిదారుల గృహాలను సందర్శించి, వారి సమస్యలు, తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణాలు చేపట్టాలని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ గౌడ్, ఏపీఓ కృష్ణమూర్తి, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ ఇందిర, టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నరేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ అమృత, కారోబార్ భార్గవి, పాఠశాల ఉపాధ్యాయులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యాలయాల్లో ఓటరు జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రదర్శన



ఖమ్మం రూరల్, ఆగస్టు 28 : ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు ఆయా పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ ఓటరు జాబితాకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను ప్రదర్శించారు. ఖమ్మం రూరల్ మండలంలో ఏదులాపురం మున్సిపాలిటీ విభజన అనంతరం 21 పంచాయతీలుగా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ పంచాయతీల పరిధిలో మొత్తం 35,796 మంది ఓటర్లు ఉండగా వారిలో మహిళా ఓటర్లు 18,640 మంది కాగా, పురుష ఓటర్లు 17,154 మంది ఉన్నారు. మరో ఇద్దరు ఇతర ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెల్పారు.

## నేడు జాతీయ క్రీడా దినోత్సవం-హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

హాకీ వీరుడుగా, హాకీ మాంత్రికుడుగాప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేజర్ ధ్యాన్ చంద్ 29 ఆగస్టు 1905న ప్రయాగలో జన్మించారు. ఆయన జయంతి రోజుని జాతీయ క్రీడా దినంగా మనం జరుపుకుంటాం.1926 నుంచి 1948 వరకు 22 సంవత్సరాలలో ఆయన కెరీర్‌లో 400 అంతర్జాతీయ గోల్స్ కలిపి మొత్తం 1,000 గోల్స్ సాధించాడు. ధ్యాన్ చంద్ నాయకత్వంలో, భారత హాకీ జట్టు అనేక విజయాలు సాధించింది. ఆయన 1928, 1932, 1936లో భారతదేశానికి 3 ఒలింపిక్ బంగారు పతకాలు సాధించంలో ముఖ్య పాత్ర పోషించాడు. మూడు సార్లు వరుసగా ఒలింపిక్ బంగారు పతకాన్ని గెలుచుకొని తన పేరు చరిత్ర పుటలలో ఎక్కించుకున్నారు.తన క్రీడా పాటవంద్వారా ప్రపంచదేశాలలో భారత విజయ పతాకాన్ని రెపరెపలాడించినధ్యాన్ చంద్ జీవిత విశేషాలను కొన్నింటినిగుర్తుచేసుకుందాం.1928లో ఆమ్స్టర్ డ్యాం, 1932 లాస్ ఏంజిల్స్, 1936 బెర్లిన్ ఒలంపిక్ క్రీడలలో ధ్యాన్ చంద్ నాయకత్వంలోని హాకీజట్టుస్వర్ణపతకాలను సాధించింది. ఈ క్రీడలలో జరిగినమొత్తం 48 మ్యాచ్ లనూ భారత హాకీ జట్టుగెలుపొందడం విశేషం. భారత హాకీజట్టుకి ప్రపంచంలో 20 ఏళ్ళ పాటుఎదురే లేకపోయింది. భారత్ తో తలబడిన అన్ని మ్యాచ్లలోనూ అమెరికా అతి ఘోరంగా పరాజయం పాలయ్యింది. ఇదిజీర్ణించుకోలేని అమెరికా కొన్నేళ్ళ పాటు దేశంలో హాకీనినిషేధించింది. ఇంతకన్నా అద్భుత విజయం ప్రపంచంక్రీడారంగంలో ఇంకేముంటుంది

ఇయ్యాల తెలంగాణ




# కరీంనగర్ లో విస్తారంగా వర్షాలు



కరీంనగర్ ఆగస్టు 28, (న్యూస్ పల్స్)ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఓ మోస్తారు నుంచి భారీ వర్షం కురుస్తోంది. బుధవారం రాత్రి నుంచి వర్షం కురుస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో జనజీవనం స్థంభించింది. జలాశయాలకు భారీగా వరద నీరు చేరింది. మానేరు జలాశయాలకు వరదలు పోటెత్తాయి. మానేర్ ఉప్పొంగడంతో మిడ్ మానేర్ రిజర్వాయర్ కు భారీగా వరద చేరింది. 17 గేట్లు ఎత్తి 23280 క్యూసెక్కుల నీరు లోయర్ మానేర్ డ్యామ్ ఎల్ఎండికి విడుదల చేసారు. మిడ్ మానేర్ కు ఇన్ ఫ్లో 62830 క్యూసెక్కులుఔట్ ఫ్లో 32990 క్యూసెక్కులు. మిడ్ మానేర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 27.55 టీఎంసీలు. ప్రస్తుతం నీటి నిలువ 20.26 టిఎంసీలు. ఎల్ఎండికి వరద పోటు పెరిగింది. ఇన్ ఫ్లో 51097 క్యూసెక్కులు. ఔట్ ఫ్లో 260 క్యూసెక్కులు. ఎల్ఎండి పూర్తిస్థాయి నీటి నిలువ సామర్థ్యం 24 టీఎంసీలు. ప్రస్తుతం నీటి నిలువ 13.65 టీఎంసీలు.మరోవైపు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద పోటెత్తింది. ఇప్పటికే 40 గేట్ల 372400 క్యూసెక్కుల నీటిని దిగువ గోదావరిలోకి విడుదల చేసారు. ఆరు నుంచి ఏడు లక్షల క్యూసెక్కుల నీటిని వదిలే అవకాశం వుంది. అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. గోదావరితీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శంకరపట్నం మండలంలో ఆర్కండ్ల వాగు ఉదృతం గా ప్రవహిస్తోంది. దాంతో పోలీసులు రహదారిని మూసివేసారు. శంకరపట్నం – వీణవంక మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ధర్మపురి వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. గోదావరి నీట శ్రాద్ధ మండపం మునిగిపోయింది. తీరంలోని సంతోషి మాతా ఆలయంలోకి గోదావరి వరద చేరింది. తీరంలోని మరో ఆలయం గోదావరి మాతా ఆలయం దాటి గోదావరీ వరద ప్రవాహం సాగుతోంది. గోదావరి తీరప్రాంత చిరు వ్యాపారులను అధికారులు తరలించారు. ప్రజలు గోదావరీ లోతట్టు ప్రాంతాలకు వెళ్ళంకుండా అప్రమత్తం చేస్తున్నారు.

# ఔటర్ రింగ్‌రోడ్డుపై భారీ సోలార్ ప్రాజెక్టు

హైదరాబాద్, ఆగస్టు 28,(న్యూస్ పల్స్)హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డును సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చేందుకు సర్కార్ సిద్ధమవుతోంది. 158 కిలోమీటర్ల మేర సోలార్ పలకలు ఏర్పాటు చేసి 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థలం ఆదా అవుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కోసం హెచ్‌జీసీఎల్ కన్సల్టెంట్‌లను నియమించనుంది.హైదరాబాద్ మహానగరం చుట్టూ ఉన్న 158 కిలోమీటర్ల ఔటర్ రింగ్‌రోడ్డు (ఓఆర్ఆర్) ద్వారా కరెంట్ ఉత్పత్తి చేయాలని తెలంగాణ ప్రణాళికలు రచిస్తోంది. ఓఆర్ఆర్‌ను సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చేందుకు హెచ్ఎండీఏ రెడీ అయింది. ఈ మేరకు కార్యాచరణ రూపొందించడానికి హైదరాబాద్ గ్రోత్ కారిడార్ సంస్థ (హెచ్‌జీసీఎల్) కన్సల్టెంట్‌లను నియమించనుంది. ఈ నెల 28 టెండర్లకు చివరి తేదీగా ప్రకటించారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే.. ఇది దేశంలోనే ఒక వినూత్నమైన, పర్యావరణ అనుకూల ప్రాజెక్టుగా నిలుస్తుంది.ప్రస్తుతం ఔటర్ రింగ్‌రోడ్డుపై నానక్‌రాంగూడ నుంచి టీఎస్‌పీఏ, నార్సింగి నుంచి కొల్లూరు వరకు 19.2 కిలోమీటర్ల మేర సోలార్ రూఫ్‌టాప్‌తో సైకిల్ ట్రాక్ ఏర్పాటు చేశారు. దీనికి రూ.100 కోట్ల వరకు ఖర్చు చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 16 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకోగా.. ప్రస్తుతం 13 మెగావాట్ల వరకు ఉత్పత్తి అవుతోంది. ఈ విద్యుత్తును ఓఆర్ఆర్‌పై ఉన్న ఎల్‌ఈడీ లైట్లు, ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు.తాజా ప్రణాళికల ప్రకారం.. ఓఆర్ఆర్ మొత్తం చుట్టూ సోలార్ పలకలను ఏర్పాటు చేయడం ద్వారా దాదాపు 100 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనికోసం రింగ్‌రోడ్డు మధ్యలో ఉన్న సెంటర్ మీడియన్లు, రెండు వైపులా ఉన్న సర్వీస్ రోడ్ల వెంట సోలార్ పలకలను ఏర్పాటు చేయనున్నారు. 100 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి సుమారు రూ.500 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా.ఈ ప్రాజెక్టు వలన కేవలం ఆర్థిక ప్రయోజనాలు మాత్రమే కాకుండా.. పర్యావరణానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ద్వారా కార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గుతాయి. అలాగే, రోడ్ల మధ్యలో, సర్వీస్ రోడ్ల వెంట సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయడం వల్ల స్థలం కూడా ఆదా అవుతుంది. హెచ్‌జీసీఎల్ ఈ ప్రాజెక్టును వేగవంతం చేసి, సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని చూస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ (వివరాల ప్రాజెక్టు నివేదిక)ను తయారు చేయడానికి కన్సల్టెంట్‌లను నియమిస్తున్నారు.



# రేవంత్ ను ఆడేసుకుంటున్న బీఆర్ఎస్

హైదరాబాద్, ఆగస్టు 28,(న్యూస్ పల్స్)హార్ రాష్ట్రంలో త్వరలో శాసనసభకు ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో గెలవడంఇండియా కూటమికి అత్యంత ఆవశ్యకం గా మారింది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి జీవన్మరణ సమస్యగా మారింది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో ఆ పార్టీ విజయం సాధిస్తామనే ధీమా లో ఉండేది. కానీ ఆ పార్టీ ఊహించిన ఫలితం రాకుండా పోయింది. దీంతో అప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ బిజెపిని లక్ష్యంగా చేసుకొని విమర్శలను మొదలు పెట్టింది. ఓటు చోరీ అనే అస్త్రాన్ని ప్రయోగించింది. రాహుల్ గాంధీ అయితే ఏకంగా బీహార్ లో ప్రధానమంత్రిని లక్ష్యంగా చేసుకొని వినూత్నంగా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ముందు వరుసలో ఉంటున్నారు. రాహుల్ గాంధీ అయితే ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశించి ఓట్ల చోరీకి పాల్పడ్డ వ్యక్తి అంటూ విమర్శిస్తున్నారు.బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ పిలుపుమేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ వెళ్లారు. రాహుల్ గాంధీ చేపడుతున్న ఓటు అధికారి ర్యాలీలో రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో తాము చేపట్టిన కుల గణన గురించి.. మహిళలకు ఉచితంగా కల్పిస్తున్న ఫ్రీ బస్సు గురించి.. అన్నదాతలకు చేసిన రుణాల మాఫీ గురించి రేవంత్ వివరించారు.. బీహార్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరాన్ని రేవంత్ వివరించారు. రేవంత్ కు హిందీ మీద పట్టు ఎక్కువ కాబట్టి బీహార్ ప్రజలకు అర్థమయ్యే విధంగా మాట్లాడారు.. రాహుల్, ప్రియాంక తో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.. ఇది సహజంగానే తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు ఉత్సాహాన్ని కలిగించింది. కొంతకాలంగా రేవంత్ ను రాహుల్ దూరం పెడుతున్నారనే విమర్శలకు సరైన సమాధానం లభించినట్లయిందని కాంగ్రెస్ శ్రేణులు భావించాయి. వారి ఆనందాన్ని దూరం చేశారు జన్ సూరజ్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కిషోర్.ప్రశాంత్ కిషోర్ బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఆయన గతంలో ఎన్నికల వ్యూహకర్తగా ఉండేవాడు. ఆ తర్వాత రాజకీయ నాయకుడిగా మారిపోయారు. ఒక పార్టీని కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుత బీహార్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రిగా రేవంత్ బీహార్ ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ తరపున చేస్తున్న నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ స్పందించారు.." అసలు రేవంత్ రెడ్డి ఎవరు? ఆయనకు బీహార్ రాష్ట్రంలో ఏం పని? ఎన్నికల జరుగుతున్న సమయంలో బీహార్ ప్రజలను అవమానించేలా మాట్లాడారు.. ఇప్పుడు ఆయన బీహార్ రాష్ట్రానికి వచ్చి ఓట్లు అడుగుతున్నారు. ఒకవేళ రేవంత్ గనుక గ్రామాల్లోకి వచ్చి ఉంటే కర్రలు తీసుకొని తరిమే వాళ్ళు. బీహార్ రాష్ట్రాన్ని అవమానించడం కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి కూడా అలవాటే. ఇది రాహుల్ గాంధీ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తోందని" ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించారు. అయితే ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్.. భారత రాష్ట్ర సమితి నాయకులను ఉద్దేశించి విమర్శలు చేస్తున్న క్రమంలో బీహార్ ప్రస్తావన వచ్చింది. కెసిఆర్ పూర్వీకులు బీహార్ నుంచి వచ్చిన వారిని.. బీహార్ వారి మనస్తత్వం దోపిడీ చేసే వ్యక్తుల మాదిరిగా ఉంటుందని రేవంత్ వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలను ఇప్పుడు ప్రశాంత్ కిషోర్ ఉటంకించారు.. ప్రశాంత్ కిషోర్ చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా విభాగం విపరీతంగా సర్కులేట్ చేస్తోంది..

# వానలతో అతలాకుతలం...

హైదరాబాద్, ఆగస్టు 28,(న్యూస్ పల్స్)ఆకాశానికి చిల్లుపడ్డట్టు.. వరుణ దేవుడికి పట్టరాని కోపం వచ్చినట్టు.. కుండ పోత వాన.. జోరైన జడివాన.. మిన్నూ మన్నూ ఏకం చేసే విధంగా వర్షం కురిసింది. వర్షం ధాటికి కొండ ప్రాంతాల నుంచి వరద విపరీతంగా వచ్చింది. చెట్లు కొట్టుకు వచ్చాయి. రోడ్లు నామరూపాలు లేకుండా పోయాయి. పెద్ద పెద్ద భవనాలు కుప్ప కూలిపోయాయి. వంతెనలు ధ్వంసమయ్యాయి. గ్రామాలకు గ్రామాల మధ్య సంబంధాలు తెగిపోయాయి.జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ లో ప్రస్తుతం విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. కొద్దిరోజుల క్రితమే ఈ రాష్ట్రాలలో క్లౌడ్ బరస్ట్ చోటుచేసుకుంది. వర్షాలు విపరీతంగా కురవడంతో ఈ రాష్ట్రాలలో విపరీతమైన నష్టం చోటుచేసుకుంది. కనివిని ఎరుగని స్థాయిలో జమ్ము కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. జమ్మూ నగరంలో గడచిన 12 గంటల్లో ఏకంగా 30 సెంటీమీటర్ల కు మించిన వర్షపాతం నమోదయింది. రోడ్లపై నీరు ఉప్పొంగి ప్రవహిస్తోంది. పాఠశాలలు, కళాశాలకు సెలవు ప్రకటించారు. మరోవైపు పంజాబ్ రాష్ట్రంలోనూ విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. వరదలు కూడా ముంచెత్తుతున్నాయి. వరద వల్ల రోడ్లు నామరూపాలు కోల్పోయాయి. భవనాలు చూస్తుండగానే నేలకూలిపోయాయి. పంట పొలాలు ఇసుక మేటలు వేశాయి.హిమాలయ పర్వతాలకు దగ్గరగా ఉన్న రాష్ట్రాలలో ఈ ఏడాది విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. మండు వేసవిలోనే ఈ ప్రాంతంలో వర్షాలు కురిశాయి. ఇప్పుడు కూడా అదే స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయి. కాకపోతే గడిచిన వాన కాలంలో ఈ స్థాయిలో వర్షాలు కురవలేదు. ఈసారి మాత్రం విపరీతమైన వర్షాలు కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఈ వర్షాల వల్ల వందల కోట్లలో నష్టం వాటిల్లు ఉంటుందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. మరి కొద్ది రోజులపాటు ఈ రాష్ట్రాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుస్తోంది. వరద నీటి వల్ల ఈ ప్రాంతంలోని నదులు ప్రమాదకరస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. ఈ ప్రాంతంలో దట్టమైన మేఘాలు ఆవరించి ఉండటం వల్ల క్లౌడ్ బరస్ట్ ఏర్పడుతోందని.. గతంలో ఎన్నడు కూడా ఇలాంటి పరిస్థితి ఎదుర్కోలేదని నిపుణులు చెబుతున్నారు. ఈ స్థాయిలో వర్షాలు కురుస్తుంటే మనుషులు బతకడం కష్టమేనని సోషల్ మీడియాలో నెటిజన్లు పేర్కొంటున్నారు.డు పట్టణాలలో 30 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయింది. ఫలితంగా ఈ పట్టణాల పరిధిలో గ్రామాలన్నీ జలమయమయ్యాయి. కామారెడ్డి పట్టణ పరిధిలోని బొగ్గగుడిశా గ్రామం నోట మునిగింది. ఈ గ్రామంలో 9 మంది వాగులో చిక్కుకుపోవడంతో.. రెస్క్యూ బృందాలు వెంటనే స్పందించాయి. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. సుమారు గంటపాటు జరిగిన ఈ ఆపరేషన్లో దాదాపు 20 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఆ తర్వాత ఆ 9 మందిని అత్యంత సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. జల ప్రవాహం అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో వాగులో చిక్కుకుపోయిన తొమ్మిది మంది ఆర్తనాదాలు చేశారు.రికార్డు స్థాయిలో వర్షం..మేఘ విస్ఫోటనం వల్ల కామారెడ్డి, మెదక్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదయింది. మెదక్లోని చుట్టుపక్కల గ్రామాలు మొత్తం జలమయమయ్యాయి. కామారెడ్డిలో రైల్వే ట్రాక్ కింది నుంచి వరద నీరు ప్రవహించడంతో.. ట్రాక్ గాలిలో వేలాడుతోంది. దీంతో నిజామాబాద్, కామారెడ్డి మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. పలు రైళ్ల రాకపోకలను దక్షిణ మధ్య రైల్వే నిలిపివేసింది. వేరే మార్గం మీదుగా రైళ్లను నడుపుతోంది.. కామారెడ్డిలో కనివిని ఎరుగని స్థాయిలో వర్షాలు కురవడంతో జనజీవనం పూర్తిగా స్తంభించింది.. పంటచేలన్నీ ఇసుక మేటలు వేశాయి. చేతికొచ్చిన పత్తి నాశనమైంది. పసుపు తోటలు నేలమట్టమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగిపోయాయి. విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. రోడ్లన్నీ కొట్టుకుపోయాయి.చెరువు కట్టలకు గండ్లువిపరీతమైన వర్షం వల్ల కామారెడ్డి, మెదక్ పట్టణాలలో చెరువులు అలుగులు పోస్తున్నాయి. పలు ప్రాంతాలలో చెరువు కట్టలకు గండ్లు పడ్డాయి. దీంతో చెరువులో నీరు మొత్తం పంట పొలాలను ముంచింది. ఇసుక మేటలు వేయడంతో పంట పొలాలు దేనికీ పనికిరాకుండా పోయాయి. అయితే ఈ స్థాయిలో ఈ పట్టణాలలో వర్షపాతం నమోదు కావడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారి అని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. కామారెడ్డి, మెదక్ లో నీట మునిగిన ప్రాంతాలలో కలెక్టర్, ఎస్పీలు పర్యటిస్తున్నారు. సహాయక చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. కేంద్ర రెస్క్యూ బృందాలతో సమన్వయం చేసుకుంటూ నీటమునిగిన ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేర్చుతున్నారు. ఇప్పటివరకు ప్రాణ నష్టం చోటు చేసుకోకపోయినప్పటికీ.. ఆస్తి నష్టం మాత్రం భారీగా జరిగిందని అధికారులు చెబుతున్నారు. ఈ నష్టం వందల కోట్లల్లో ఉంటుందని వారు వివరిస్తున్నారు.

# మెదక్ జిల్లా ముంపు ప్రాంతాలను పర్యటించిన మాజీ మంత్రి హరీష్ రావు

మెదక్ మాజీ మంత్రి హరీష్ రావు గురువారం నాడు జిల్లాలోని ముంపు ప్రాంతాలలో పర్యటించారు. రాజి పెట గ్రామం లో వరద ప్రవాహంలో గల్లంతు అయిన ప్రాంతాన్ని సందర్శించారు.



రాజి పెట గ్రామంలో వరదలో చిక్కుకొని చనిపోయిన సత్యం కుటుంబాన్ని పరామర్శించారు. హరీష్ రావు మాట్లాడుతూ మెదక్, కామారెడ్డి వరద ప్రవాహంలో ఇబ్బంది పడుతుంటే ముఖ్యమంత్రి మూసి సుందరీ కరణ, ఆటల పోటీల అంశంపై రివ్యూ చేస్తున్నారు. ఒక మంత్రి అయితే అత్యవసరమైతే తప్ప హెలికాప్టర్ వాడలేము అని అంటున్నారు. మెదక్ జిల్లా రాజాపేట్ వరదల్లో చిక్కుకొని ఇద్దరు కరెంటు పోల్ ఎక్కి నాలుగైదు గంటలు గా సహాయం కోసం ఎదురుచూసారు. హెలికాప్టర్ పంపించి ఉంటే వాళ్ళు ప్రాణాలతో దక్కేవారు. చనిపోయిన రెండు కుటుంబాలకు 25 లక్షల ఆర్థిక సహాయం చేయాలి. నష్టపోయిన పంట పొలాలకు ఎకరానికి 25000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి. ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. మెదక్ ముంపు ప్రాంతాలకు ప్రజలు సహాయక చర్యల కోసం ఎదురుచూస్తున్నారు. తాగునీరు లేకపోవడంతో వర్షం నీరు తాగుతున్నారు. ధూప్ సింగ్ తాండా ప్రజలు సహాయం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.

# మళ్లీ తెరపైకి ఇచ్చంపల్లి

కరీంనగర్, ఆగస్టు 28 (న్యూస్ పల్స్)కాళేశ్వరం వల్ల తెలంగాణకు లాభం లేదని.. దానివల్ల విపరీతమైన ఖర్చు అవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నది. ఇందులో భాగంగానే ఖర్చు లేకుండానే.. తెలంగాణలో మెజారిటీ పంట పొలాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే నిజాం కాలం నాటి ప్రాజెక్టును తెరపైకి తీసుకువచ్చింది. ఇంతకీ ఆ ప్రాజెక్టు ఏమిటి? నిజాం కాలంలోనే ఫ్రెంచ్ దేశాలు చెందిన ఇంజనీర్లు ఇచ్చంపల్లి ప్రాజెక్టును మొదలుపెట్టారు.. ఆ తర్వాత ఈ ఆగిపోయింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం గురించి చర్చ జరుగుతున్న నేపథ్యంలో.. నిజాం కాలంలో ఇచ్చంపల్లి ప్రాంతం వద్ద నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టును పూర్తి చేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు ఈ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలను బీడు భూములకు మళ్ళించాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.ఫ్రెంచ్ దేశానికి చెందిన 30 మంది ఇంజనీర్లు.. వేలాది మంది కూలీలు ఇచ్చంపల్లి ప్రాజెక్టు పనుల్లో అప్పట్లో తలమునకలయ్యారు. ఒకవేళ ఆ ప్రాజెక్టు గనుక అప్పట్లో పూర్తయి ఉంటే హైదరాబాద్ నగరానికి నిత్యం తాగునీరు అందేది. అంతేకాదు లక్షల ఎకరాలకు సాగునీరు కూడా అందేది. అయితే అనుకోకుండా ఏర్పడిన అవాంతరాల వల్ల ఈ ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయి. అంతు చిక్కని వ్యాధి సోకి ఇంజనీర్లు, కూలీలు చనిపోయారు. ఇక ఆ తర్వాత ఆ ప్రాజెక్టు పనులు మొదలు కాలేదు. అయితే ఇప్పటికి నాటి కట్టడాలు కనిపిస్తూనే ఉన్నాయి.. ముఖ్యంగా చత్తీస్ గడ్ వైపు నిర్మించిన బండ్ అత్యంత బలంగా కనిపిస్తోంది.నదులను అనుసంధానం చేయాలని ఇటీవల కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఇక్కడి జీవ నదులను అనుసంధానం చేయాలని భావిస్తున్నారు.. ఇందులో భాగంగానే ఇటీవల ఇంజనీర్లు సమగ్రంగా పరిశీలన చేపట్టారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టుతో పాటు ములుగు జిల్లా మంగపేట మండలం రాంపురం, కన్నాయిగూడెం మండలం కంతనపల్లి వద్ద గోదావరి పరివాహక ప్రాంతాలను పరిశీలించారు. అయితే నాడు ఫ్రెంచ్ ఇంజనీర్లు డిజైన్ చేసిన ఎత్తిపోతల పథకం నేటికీ అనుకూలంగానే ఉందనే భావన సాగునీటి రంగ వ్యక్తమవుతోంది. అయితే నాటి కట్టడాలను పునరుద్ధరించి.. ఇప్పటి కాలానికి అనుగుణంగా ఆధునికరించి గోదావరి జలాలను బీడు భూములకు మళ్ళించాలనేది రేవంత్ ప్రభుత్వం ప్రతిపాదనగా ఉన్నట్టు తెలుస్తోంది.మరోవైపు గోదావరి నది మీద నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి మహారాష్ట్ర నుంచి వచ్చే ప్రాణహిత నది నీళ్లు మాత్రమే ఆధారం. ప్రాణహిత ప్రవాహం వల్ల మేడిగడ్డ ప్రాంతంలో 2,843 ఎఓఅ ల మీరు అందుబాటులో ఉంటుంది. ప్రాణహిత తరహాలోనే ఎంత చెప్పండి ప్రాంతం ఎగువన 108 మీటర్ల దూరంలో ఇంద్రావతి నది గోదావరిలో కలుస్తుంది. పూర్తిగా అడవి ప్రాంతం నుంచి వస్తున్న ఇంద్రావతి నది ప్రవాహం వృధాగా సముద్రంలో కలుస్తోందని నిపుణులు చెబుతున్నారు. ప్రాణహితతో పాటు ఇంద్రావతి నది ప్రవాహాన్ని కూడా పూర్తిస్థాయిలో వాడుకుంటే తెలంగాణలో కరువు అనేది ఉండదని అధికారులు చెబుతున్నారు. ఇచ్చంపల్లి వద్ద ప్రాజెక్టు నిర్మించి.. ఆ నీటిని నాగార్జునసాగర్ వైపు తరలిస్తే మరింత ఉపయుక్తంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఇచ్చంపల్లి వద్ద 600 టిఎంసిల నీరు అందుబాటులో ఉంటుందని సాగునీటి రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కృష్ణా నది పరివాహకంలో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవడం లేదు.. గోదావరి పరివాహక ప్రాంతంలో మాత్రం వర్షాలు మెండుగా ఉంటున్నాయి. అందువల్లే ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మించి.. తద్వారా ఆ నీటిని కృష్ణా నదికి మళ్లిస్తే నీటి కొరతను తగ్గించవచ్చునేది సాగునీటి రంగ నిపుణుల అభిప్రాయం.. ఇంద్రావతి నదికి 116 మీటర్ల దూరంలో ఉన్న భూపాలపల్లి జిల్లా పలిమెల ఆరంపల్లి వద్ద అప్పట్లో ఫ్రెంచ్ ఇంజనీర్లు గోదావరి నదిపై ఆనకట్టను నిర్మించారు.

# ఓటరి లిస్ట్ కుస్తీలు

హైదారాబాద్, ఆగస్టు 28,కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీ ఆందోళన తెలంగాణలో తేడా కొడుతోందా? ఆ పార్టీ డిఫెన్స్‌లో పడే పరిస్థితి వస్తోందా? బీజేపీ రివర్స్ అటాక్ మొదలు పెట్టిందా? అందుకు సమాధానం చెప్పుకోవడం ఇక్కడి అధికార పార్టీ నేతలకు ఇబ్బందిగా మారిందా? అంటే ఔననే సమాధానమే వస్తోందిదేశ వ్యాప్తంగా ఓట్ చోరీ ఆందోళనతో ఓ రేంజ్‌లో జనంలోకి వెళ్ళే ప్లాన్‌లో ఉంది కాంగ్రెస్ పార్టీ. ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్న బీహార్‌లో బైక్ ర్యాలీలు, ఇతర ఆందోళనలతో హోరెత్తిస్తున్నారు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ. మిగతా చోట్ల ఎలా ఉన్నా? తెలంగాణలో మాత్రం ఈ విషయంలో రచ్చ అయ్యేట్టు కనిపిస్తోందంటున్నారు పరిశీలకులు. ఇక్కడ హస్తం మీదికి బాణాలు ఎక్కుపెడుతోంది కమలం.లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ చోరీ జరిగి ఉంటే? అంతకు ఆరు నెలల ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మీరెలా గెలిచారు? మీకు అధికారం ఎలా వచ్చింది? ఆ ఆరునెలల వ్యవధిలో స్వల్ప మార్పులే తప్ప ఓటర్స్ లిస్ట్‌లో భారీ మార్పులేవీ జరగలేదు కదా అని ప్రశ్నిస్తున్నారు కమలం నాయకులు. దొంగ ఓట్లను తొలగించి మళ్ళీ అసెంబ్లీ ఎన్నికలకి సిద్ధమా అని కూడా సవాల్ చేస్తున్నారు. దీంతో? తెలంగాణ వరకు ఒక రకంగా కాంగ్రెస్ డిఫెన్స్‌లో పడ్డట్టే కనిపిస్తోందని అంటున్నారు. ఈ వ్యవహారంలో ఆ పార్టీ ఇతర రాష్ట్రాల్లో ఏం మాట్లాడినా? నడుస్తుందేమోగానీ? ఇక్కడ, అధికారంలో ఉన్న రాష్ట్రంలో అలా నడవకపోవచ్చన్న అభిప్రాయాలు పెరుగుతున్నాయి. ఆచితూచి మాట్లాడకుంటే ఎదురు దెబ్బలు తగులుతాయన్న సలహాలు సైతం వినిపిస్తున్నాయి. అయితే?పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఓట్ చోరీ తుట్టెను కదిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు చోరీ కి పాల్పడిందని? దొంగ ఓట్లతోనే 8 ఎంపీ సీట్లు గెలిచిందని ఆరోపించారాయన. పీసీసీ చీఫ్ వ్యాఖ్యలకు బీజేపీ గట్టిగానే కౌంటర్ ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల సంగతి ఏంటని, రాష్ట్రంలో దొంగ ఓట్లతోనే గెలిచారా అని ప్రశ్నిస్తోంది.ఇక, కాంగ్రెస్ కూడా 8 ఎంపీ సీట్లు గెలిచింది కదా.. మరి ఆ సంగతేంటని అడుగుతున్నారు కాషాయ నేతలు. లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీనే కదా.. అధికార యంత్రాంగం మొత్తం రాష్ట్ర ప్రభుత్వం చేతిలోనే ఉందికదా?. మరి బీజేపీ ఓట్ల దొంగతనానికి పాల్పడితే మీరెందుకు మౌనంగా ఉన్నారని గట్టిగా అడుగుతున్నారు తెలంగాణ బీజేపీ నాయకులు. 64 మంది ఎమ్మెల్యేలు ఆ పార్టీ కి ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన 6 నెలల లోపే పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినప్పుడు ఉన్న ఓటర్ జాబితా తోనే లోక్‌సభ ఎన్నికలు జరిగాయని చెబుతున్నారు బీజేపీ లీడర్స్. ఒక వేళ ఓటర్ జాబితా ఫేక్ అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న 64 మంది ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారన్నది బీజేపీ క్వశ్చన్. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి పోలింగ్ ఏజెంట్స్ లేరా, వాళ్ళంతా బూత్‌ల దగ్గర ఏం చేశారంటూ నిలదీస్తోంది బీజేపీ. నిజంగానే మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించినట్టు దొంగ ఓట్లు ఉంటే? వాటిని తొలగించి మళ్ళీ అసెంబ్లీ ఎన్నికలకి వెళ్లేందుకు కాంగ్రెస్ సిద్ధమా అని సవాల్ చేస్తున్నారు బీజేపీ నేతలు. కాంగ్రెస్ చీఫ్ తెలంగాణ ప్రజలను అవమానించేలా మాట్లాడారని అంటోంది బీజేపీ.

ఇయ్యాల తెలంగాణ



# పార్టీ విస్తరించేది ఎలాగా..

విజయవాడ, ఆగస్టు 28, ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీ కేవలం ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2024 ఎన్నికల పరిస్థితులు వేరు. 2029లో జరగబోయే పరిస్థితులు వేరుగా ఉంటాయి. ఎందుకంటే 2024కు ముందు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎన్నడూ అధికారంలో ఉండలేదు. అదే సమయంలో ఆయనపై జనంలో కూడా బాగా హోప్స్ ఉన్నాయి. పవన్ కల్యాణ్ నీతి మంతుడు. నిజాయితీ పరుడు. రాజకీయాల్లో అవినీతి చేసి డబ్బులు సంపాదించాల్సిన అవసరం లేదు. ఇప్పటికీ అదే నిజం. ఎందుకంటే ఆయన సినిమాల ద్వారానే తన ఆదాయాన్ని సంపాదించుకుంటారు. ఒక్క సినిమా చేస్తే చాలు పార్టీని ఏడాది పాటు నడపటానికి అవసరమైన డబ్బులు సమకూరుతాయి. అందులో పవన్ కల్యాణ్ కు, రాజకీయ నేతలకు మధ్య చాలా తేడా ఉంది. ఏదో చేయాలని మాత్రమే రాజకీయాల్లోకి వచ్చారు. వారసత్వంగానో లేక రాజకీయాల్లో పదవులు సంపాదించుకుని సొమ్ములు మూటగట్టుకుందామన్న ధ్యాస కూడా లేదు. తాను ఫీలయితే సొంత డబ్బులు అయినా ఇచ్చి ఆ సమస్యకు పరిష్కారం చూపడంలో ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ముందుంటారు. అటువంటి పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వంలో కీలకంగా మారారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా జోడీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తుందని ఆశించారు. అయితే అనేక కారణాలు ఆయన కాళ్లకు బ్రేకులు వేశాయనే చెప్పాలి.ఎందుకంటే గత పద్నాలుగు నెలల నుంచి పవన్ కల్యాణ్ తనకు బాధ్యత అప్పటించిన మంత్రిత్వ శాఖలో విజయం సాధించినప్పటికీ, ఉప ముఖ్యమంత్రిగా మాత్రం ఆశించిన రీతిలో పనితీరు లేదన్నది ప్రజాభిప్రాయంగా వినిపిస్తుంది. ఏ విషయంలోనూ కూటమి ప్రభుత్వంలో తీసుకుంటున్న నిర్ణయాలు తప్పని చెప్పే పనికి దూరంగా ఉంటుండటంతో కొంత పవన్ ఇమేజ్ రాజకీయంగా డ్యామేజీ అయిందనే చెప్పాలి. అయితే పవన్ కల్యాణ్ అంటే నేటికీ అభిమానమున్న జిల్లాలు కొన్ని మాత్రమే మిగిలి ఉన్నాయి. అక్కడ కూడా 2024 ఎన్నికల కంటే ముందున్న పరిస్థితులకు భిన్నంగా మారాయి. అయినా రెండు జిల్లాల్లోనే నేటికీ పవన్ కల్యాణ్ పార్టీ బలంగా ఉండటంతో మిగిలిన జిల్లాల్లో బలహీనంగా ఇప్పటికీ కొనసాగుతుండటంతో రానున్న ఎన్నికల నాటికి పవన్ రంగంలోకి దిగి మార్చకపోతే మరింత దిగజారే అవకాశాలున్నాయన్నది సుస్పష్టం.జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 30వ తేదీన విశాఖపట్నంలో జనసేన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పార్టీకి చెందిన వేలాది మంది కార్యకర్తలు హాజరుకానున్నారని సమాచారం. ఈ సమావేశం ద్వారా పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ బలోపేతం కోసం పవన్ ఎలాంటి సూచనలు చేయనున్నారు, కూటమి ప్రభుత్వ ఏర్పాటులో తమ పాత్రపై చెబుతారా అన్నది ఆసక్తి పెంచుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కేడర్ బలోపేతం కోసం పవన్ యాక్షన్ ప్లాన్ ఏంటన్నది ఈ సమావేశాలతో క్లారిటీ రానుంది

# ఆలోపతితో పాటు.. ఇతర వైద్య సేవలు

అనంతపురం, ఆగస్ట 28,ఏపీలో ఆయుష్ వైద్య సేవలను మెరుగుపరచడంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టిందని ఆరోగ్యశాఖా మంత్రి సత్య కుమార్ అన్నారు. ఆయుర్వేద, హోమియో, యూనాని, ప్రకృతి వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంలో భాగంగా ఆసుపత్రులను కొత్తగా ఏర్పాటుచేసేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోనే తొలి నేచర్ క్యూర్ వైద్య కళాశాల వైజాగ్ లో రాబోతుంది. ఇందులో 2026?27 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు ప్రారంభం కాబోతున్నాయి. విశాఖ, కాకినాడలో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులు సిద్ధమవుతున్నాయి. అలాగే... విశాఖ నగరంలోనే ప్రభుత్వ ఆయుర్వేద మందుల తయారీ, నాణ్యత పరీక్షల ప్రయోగ శాల కూడా రాబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం.. 2016?17లో నేచర్ క్యూర్ ఆసుపత్రి (ప్రకృతి వైద్య కళాశాల), రెండు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చూపుతున్న చొరవతో కాకినాడ ఆసుపత్రికి రూ.7.17 కోట్లు, విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రికి రూ.4.18 కోట్లు, నేచర్ క్యూర్ వైద్య కళాశాలకు రూ.4.08 కోట్లు మంజూరయ్యాయని వైద్య శాఖ ప్రకటన రిలీజ్ చేసింది. కేంద్రం నుంచి మూడు సంవత్సరాల తరువాత నిధుల విడుదల అవుతున్నాయనీ దీనివల్ల ఆయుష్ వైద్య సేవలు మెరుగుపడుతున్నాయని మంత్రి సత్యకుమార్ అన్నారువిశాఖలోని విమ్స్ ప్రాంగణంలో రూ.16.40 కోట్లతో చేపట్టిన నేచర్ క్యూర్ వైద్య కళాశాలలో 2026?27 విద్యా సంవత్సరం నుంచి బ్యాచులర్ ఆఫ్ నాచురోపతి అండ్ యోగా సైన్సెస్ (బీఎన్వైఎస్) కోర్సులో తరగతులు ప్రారంభంకానున్నాయి. బీఎన్ వైఎస్ కోర్సులో 50 సీట్ల భర్తీకి కేంద్రం ఆమోదం తెలుపనుంది. ఈ కళాశాల పక్కనే.. రూ.14.85 కోట్ల వ్యయంతో 50 పడకలతో చేపట్టిన ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి నిర్మాణపనులు కూడా పూర్తయ్యేదశలో ఉన్నాయి. ఈ ఆసుపత్రిలో ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ప్రజలకు త్వరలోనే అందుబాటులోనికి వస్తాయి. వీటి ఆధారంగా కేంద్రం అడ్మిషన్స్ కు అనుమతి ఇస్తుననీది. గవర్నమెంట్ ఇన్స్టిట్యూట్ అయినందున అడ్మిషన్స్ త్వరగా స్టార్ట్ చేయడానికి వెసులుబాటు ఉంది.నేచర్ క్యూర్ వైద్య కళాశాల ఏర్పాటుకు తగ్గట్లు ప్రత్యేకంగా నేచర్ క్యూర్ ఆసుపత్రి ఏర్పాటుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 50 పడకలతో ఈ ఆసుపత్రి ఏర్పాటుపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. సుమారు రూ.16 కోట్లు కేంద్రం నుంచి రానున్నాయి.విశాఖలోని శొంఠ్యాం ప్రాంతంలో సుమారు రూ.6 కోట్లతో ఆయుర్వేద ఫార్మసీ, డ్రగ్ టెస్టింగ్ లేబరోరేటరీల భవన నిర్మాణాలు పూర్తికావొచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు రూ.5 కోట్లతో పరికరాలు, యంత్రాలు, ఇతర వాటి కొనుగోళ్ల ప్రక్రియ జరగనుంది.కాకినాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో 50 పడకలతో ఆయుష్ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు కూడా పూర్తయ్యాయి. ఆయుర్వేద, హోమియో, యూనాని వైద్య సేవలు ఇక్కడ ప్రారంభించేందుకు వీలుగా అవసరమైన వైద్య పరికరాలు, యంత్రాల కొనుగోళ్లు జరుగుతున్నాయి. మూడు నెలల్లోగా ఈ ఆసుపత్రి సేవలు ప్రజలకు అందుబాటులోనికి రానున్నాయి.నేషనల్ ఆయుష్ మిషన్ కింద కాకినాడలో

# అందరూ మిత్రులే...

విజయవాడ, ఆగస్టు 28, ఏ రాష్ట్రంలోనైనా ప్రాంతీయ పార్టీలు ప్రత్యర్థులుగా ఉంటూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వాన్ని ఒకరు మద్దతిస్తే, మరొకరు వ్యతిరేకిస్తారు. కానీ ఏపీ రాజకీయాల తీరు వేరు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి ఇక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీలైన తెలుగుదేశం, వైసీపీలు కేంద్రంలో ఉండే బీజేపీ వైపు నిలుస్తున్నాయి. 2014 ఎన్నికల్లో టీడీపీ నేరుగా బీజేపీతో పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ కూడా కేంద్రంలో ఉన్న బీజేపీకి అనేక సందర్భాల్లో మద్దతుగా నిలిచింది. ఇక నాడు ప్రారంభమయిన దోస్తీ నేటి వరకూ కొనసాగుతూనే ఉంది. 2014లో కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన టీడీపీ, బీజేపీలు తర్వాత విభేదాలతో విడిపోయాయి. ఎన్డీఏ నుంచి టీడీపీ బయటకు వచ్చేసింది. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో నాడు బీజేపీని వ్యతిరేకించిన చంద్రబాబు దాదాపు ఐదేళ్లు ఢిల్లీకి వెళ్లలేదు. 2019 ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ పట్ల టీడీపీ సాఫ్ట్ కార్నర్ గా వ్యవరిస్తూ వచ్చింది. అంతేకాదు టీడీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు నలుగురు బీజేపీలోకి వెళ్లిపోయారు. ఇక అప్పటి నుంచి నాడు అధికారంలో ఉన్న వైసీపీ, ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మద్దతిస్తూ వస్తుంది. 2018 లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్న టీడీపీ చివరకు 2019 లో ఫలితాల తర్వాత మాత్రం తిరిగి బీజేపీకి దగ్గరయ్యే ప్రయత్నం చేసింది. 2024లో తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీలు కలసి పోటీ చేసి అధికారంలోకి రాగలిగాయి ఇక గత పదేళ్ల నుంచి ఏ ఎన్నికలో ఏ ఫలితం వచ్చినప్పటికీ, అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి అవసరమైన సమయంలో టీడీపీ, వైసీపీలు నేరుగానే మద్దతు ప్రకటిస్తూ వస్తున్నాయి. ఒరకంగా చూడాలంటే టీడీపీ, వైసీపీలు రెండూ బీజేపీని శత్రువుగా చూడటం లేదు. రాష్ట్రాన్ని విభజించిన కాంగ్రెస్ కు మాత్రం దగ్గరయ్యే ప్రయత్నం చేయడం లేదు. అందుకే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ, అలాగే కేంద్ర ప్రభుత్వం ఆమోదించే ప్రతి బిల్లును కూడా సమర్థించే పరిస్థితులు వచ్చాయి. అందుకే ఆంధ్రప్రదేశ్ లో బీజేపీకి శత్రుపార్టీ అంటూ ఏమీ లేదు. అందరూ మిత్రులే. అదే పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో మాత్రం ఇటు ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్, అటు జాతీయ పార్టీ కాంగ్రెస్ వ్యతిరేకంగా ఉండగా, ఏపీలో మాత్రం భిన్నమైన రాజకీయ పరిస్థితులున్నాయి. భవిష్యత్ లోనూ ఇలాగే కొనసాగే అవకాశాలున్నాయి. ఎవరు అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా సపోర్టు మాత్రం బీజేపీకి ఇవ్వడం మాత్రం ఇక్కడ రివాజుగా మారింది. తాజాగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనూ వైసీపీ మద్దతు పలకడంతో మరొకసారి ఇది చర్చనీయాంశంగా మారింది.

# తెలుగు తమ్ముళ్ల ఫైర్



విశాఖపట్టణం, ఆగస్టు 28, అడారి ఆనంద్ కుమార్.. ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు. కాషాయ కండువా కప్పుకున్న ఆరు నెలల్లోనే? అది కూడా ఎలాంటి సంఘ్ బ్యాక్గ్రౌండ్ లేకుండా రాష్ట్ర స్థాయి కీలక పదవి లభించడం కమలదళంలో కొత్త ట్రెండ్. ఇప్పుడీ పరిణామం బీజేపీ కంటే టీడీపీ వర్గాల్లోనే ఆసక్తికరమైన చర్చకు తెరతీసింది. కారణం, రాజకీయంగా చెక్ పెట్టేందుకు జరిగిన ప్రయత్నాలను లాబీయింగ్ ద్వారా తిప్పికొట్టడంలో ఆనంద్ సక్సెస్ అవ్వడమేనంటున్నారు. టీడీపీతో ఆడారి ఫ్యామిలీది మూడున్నర దశాబ్దాల అనుబంధం. ఉమ్మడి విశాఖ జిల్లా రాజకీయాలు విజయ విశాఖ కో ఆపరేటివ్ డెయిరీ చుట్టూ తిరుగుతుంటాయి. ఐదు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఎంపిక చేసేది టీడీపీ హైకమాండ్ అయినా తెరవెనుక వ్యూహాలను అమలు చేసి పార్టీకి విజయాలను అందించడంలో విశాఖ డెయిరీ మాజీ చైర్మన్ అడారి తులసీరావుది కింగ్ మేకర్ ఇమేజ్. మాడుగుల, చోడవరం, పెందుర్తి, యలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో రైతులు, పాల డెయిరీ సంఘాలతో ఉన్న నెట్ వర్క్ కారణంగా? అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్దేశించే స్థాయిలో ఆయన లాబీయింగ్ చేసేవారనేది టీడీపీ వర్గాల టాక్. ఈ కారణంతోనే డెయిరీ వ్యవహారాలపై వచ్చిన ఆరోపణల మీద 2004 ? 2009 మధ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ నిర్వహించింది.అయితే, ఆ నివేదికలు., యా జమాన్యంపై తీసుకున్న చర్యలు బహిర్గతం కాకపోగా అసలు చర్చల్లోకి రావడం మానేసి చాలా కాలం అయింది. ఈ పరిస్థితుల్లో..

2019ముందు తెలుగుదేశం పార్టీలో యాక్టివ్ పాలిటిక్స్ ప్రారంభించారు తులసీరావు కుమారుడు అడారి ఆనంద్ కుమార్. తండ్రి కేవలం తెర వెనక రాజకీయం చేయగా.. ఆనంద్ మాత్రం ఆన్ స్క్రీన్ ఎంటరైపోయారు. 2019 ఎన్నికల్లో అనకాపల్లి లోక్‌సభ సీట్లో టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగారాయన. రాజకీయ కుటుంబం, సామాజిక, ఆర్థికంగా పటిష్టంగా ఉండటంతో ఆనంద్‌పై ఆఖరి నిముషంలో అభ్యర్థిని మార్చి కొత్త స్కెచ్ వేసి సక్సెస్ అయింది వైసీపీ. అనూహ్యంగా గవర సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సత్యవతి అభ్యర్థిగా నిలిపిన ఫ్యాన్ పార్టీ భారీ విజయం నమోదు చేసింది. ఇక వైసీపీ అధికారంలోకి వచ్చాక కుటుంబ పాలనగా వున్న విజయ విశాఖ డెయిరీపై పాలకవర్గం మీద దృష్టి సారించిందనే ప్రచారం జరిగింది.ఆ ప్రచారం నడుమే.. ఎవ్వరూ ఊహించని విధంగా.. వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు ఆనంద్. తండ్రి టీడీపీకి స్టాండ్ అయితే కుమారుడు వైసీపీలో యాక్టివ్ పాలిటిక్స్ మొదలెట్టారు. గ్రేటర్ విశాఖపై పట్టు బిగించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ.. 2024 ఎన్నికల్లో విశాఖ పశ్చిమ నియోజకర్గంపై ఫోకస్ పెట్టింది. ఆ క్రమంలో టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గణబాబుపై పోటీ చేసిన ఆనంద్.. బలమైన అభ్యర్థిగా ప్రాజెక్ట్ అవ్వడంతో ఫలితాలు వచ్చే వరకు ఉత్కంఠ కొనసాగింది. కానీ, కూటమి వేవ్, వైసీపీ అంతర్గత రాజకీయాలు కారణంగా ఆనంద్ ఓడిపోయినట్టు చెప్పుకుంటారు. దీంతో ఆయన యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరం అవుతారని, వ్యాపారాలపైనే దృష్టి సారిస్తారనే ప్రచారం జరిగింది. అందుకు తగ్గట్టుగానే కొన్ని నెలలు కామ్‌గా ఉన్నారు అడారి. అదే సమయంలోలో కూటమి పార్టీలు కీలక ఆరోపణలను తెరపైకి తెచ్చాయివిశాఖ డెయిరీ నిధులు గోల్ మాల్ అయ్యాయని, కుటుంబ పాలన కారణంగా నష్టం జరుగుతోందని, పాడి రైతుల కష్టానికి ఫలితం లేకుండా పోతోందని ఆరోపించింది టీడీపీ. డెయిరీ యాజమాన్యం ప్రభుత్వ భూమిని కలిపేసుకుందంటూ జనసేన మరో విషయాన్ని బయటపెట్టింది. ఈ పరిణామాలన్నిటి మధ్య? విచారణ కోసం శాసనసభ లో పట్టుబట్టింది టీడీపీ. దీంతో విచారణకు హౌస్ కమిటీని నియమించారు స్పీకర్ అయ్యన్న పాత్రుడు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలోని కమిటీ క్షేత్ర స్థాయి పర్యటన జరిపి.. అసలు వచ్చిన ఫిర్యాదుల కంటే ఎక్కువ, ఇంకా తీవ్రమైన అవకతవకలు జరిగినట్టు అభిప్రాయపడింది. లెక్కలు తీసేందుకు సాంకేతిక సహకారం కూడా అవసరమని భావించింది. దీంతో విశాఖ డెయిరీలో అడారి ఫ్యామిలీ హవా ముగిసినట్టేనన్న ప్రచారం మొదలైంది. కీలకమైన డైరెక్టర్లు టీడీపీలోకి జంప్ అయిపోవడంతో డెయిరీ పాలిటిక్స్ ఆసక్తికరంగా కనిపించాయిఈ వ్యూహాలను ఆనంద్ ఎలా ఎదుర్కొంటారన్న చర్చ జరుగుతుండగానే మాస్టర్ స్ట్రోక్ ఇచ్చారాయన. అనూహ్యంగా బీజేపీ తీర్థం పుచ్చేసుకోవడం?..దానికి పార్టీ ముఖ్య నాయకత్వం నుంచి పూర్తిస్థాయి సానుకూలత వ్యక్తం కావడం ఆసక్తికర పరిణామం. కేవలం డెయిరీ మీద పట్టు నిలబెట్టుకోవడం కోసమే ఆనంద్ సేఫ్ గేమ్ ఆడారన్న అభిప్రాయం వ్యక్తం అయింది. అదలా ఉండగానే? ఇప్పుడు అడారికి రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్ష పీఠం లభించింది. ఇది కూటమిలో ప్రధాన భాగస్వామిగా వున్న తెలుగుదేశం పార్టీ నాయకత్వం ఊహించనిది. ఇప్పుడు కూడా టీడీపీ నాయకులు అడారి అవినీతి గురించి బహిరంగంగా మాట్లాడతారా? మిత్రపక్షం రాష్ట్ర ఉపాధ్యక్షుడి మీద విచారణ కోరతారా అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడు హౌస్ కమిటీ విచారణ ఎంత సమర్ధవంతగా ముందుకు వెళుతుందన్నది బిగ్ క్వశ్చన్. అడారి ఎత్తును టీడీపీ చిత్తు చేస్తుందా? లేక మన కూటమిలోకి వచ్చేశాడు కదా అని సర్దుకుపోతుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

# పెద్దిరెడ్డికి షాక్...

తిరుపతి, ఆగస్టు 28, ఏపీ ప్రభుత్వం సంచలనం నిర్ణయ తీసుకుంది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బినామీగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మాధవ రెడ్డికి షాకిచ్చింది. ఆయన వలసపల్లెలో ఎసైన్డ్ భూములను ఆక్రమించారని, నిషేధిత జాబితాలోని భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చర్యలు తీసుకున్నారు. మాధవ రెడ్డి అక్రమాలకు పాల్పడ్డారని కలెక్టర్ గుర్తించారు.. జూన్ 25న విచారణకు ఆదేశించారు. విచారణలో కొన్ని విషయాలు బయటపడ్డాయి.మాధవ రెడ్డి కుమారుడు వంకిరెడ్డి మోనిష్‌కుమార్‌రెడ్డి పేరు మీద 3.34 ఎకరాలను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు విచారణల తేలింది. ఇది సర్వే నెంబర్ 546/1లో జరిగింది.. అలాగే సర్వే నెంబర్ 546/2లో 5.38 ఎకరాలను మాధవ రెడ్డి తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. అక్కడ కల్యాణ మండపం, హోటల్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ విషయాలన్నీ విచారణలో తేలాయని కలెక్టర్ తెలిపారు. ఈ భూములను అప్పటి కలెక్టర్ అనుమతి లేకుండానే



ఫ్రీహోల్డ్ చేశారని, ఆమె పట్టా షరతులను ఉల్లంఘించారని విచారణలో తేలిందట. 'రద్దు చేసిన రిజిస్ట్రేషన్ భూముల వివరాలను నిషేధిత ఆదేశాల పుస్తకంలో నమోదు చేయాలి' అని మదనపల్లె మండల తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు.ఈ క్రమంలో మాధవ రెడ్డికి సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ మంగళవారం జిల్లా రిజిస్ట్రార్‌ను కలిసి ఈ విషయమై మాట్లాడారు. అలాగే ఆ భూములపై ఎలాంటి లావాదేవీలు జరగకుండా చూడాలని.. నివేదిక సమర్పించాలని జిల్లా రిజిస్ట్రార్‌ను కోరారు. వెబ్‌ల్యాండ్‌లో మార్పులు చేసి, ఆ భూములను ప్రభుత్వ భూములుగా లేదా అసైన్డ్ భూములుగా గుర్తించాలని సూచించారు. మాధవ రెడ్డితో పాటు అతని కుటుంబ సభ్యులు, బినామీల పేర్ల మీద ఉన్న భూములను కూడా గుర్తించే ప్రక్రియ వేగంగా జరుగుతోంది. మాధవ రెడ్డి మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాలు తగలబెట్టిన కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. మాధవ రెడ్డి భూములపై కలెక్టర్ చర్యలు తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

# బార్ల వైపు చూడని జనం

గుంటూరు, ఆగస్టు 28, ఆంధ్రప్రదేశ్ లో కొత్త బార్ల పాలసీకి స్పందన కొరవడింది. ఆశించిన రీతిలో దరఖాస్తులు అందకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆందోళన చెందుతున్నారు. లైసెన్సు ఫీజు భారీగా తగ్గించినప్పటికీ దరఖాస్తుదారులు ముందుకు రాకపోవడానికి కారణాలపై ఎక్సైజ్ అధికారులు ఆరా తీస్తున్నారు. నిజానికి ఏపీలో బార్ల లైసెన్స్ ల కోసం ఎప్పుడూ ఎగబడతారు. బార్లకు సమయం కూడా ప్రభుత్వం పెంచడంతో గిరాకీ పెరిగే అవకాశముంది. అత్యధిక లాభాలను ఆర్జించే అవకాశాలున్నాయి. అయినా సరే ఎందుకో గాని ఈ సారి బార్ల లైసెన్సుల కోసం దరఖాస్తులు అతి తక్కువ రావడంతో దీనిపై ఎక్సైజ్ అధికారులు కింది స్థాయి అధికారులతో మాట్లాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 840 బార్లకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈరోజుతో దరఖాస్తు గడువు ముగియనుంది. అయితే ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తులు కేవలం తొంభయి మాత్రమేనని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఇంత తక్కువ దరఖాస్తులు వస్తే లాటరీ వేయడం కూడా కష్టమేనని ఎక్సైజ్ శాఖ అధికారులు భావిస్తున్నారు. మద్యం వ్యాపారులు ఎక్కువ మంది ఉత్సాహం చూపడానికి గల కారణాలను అన్వేషించడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారు. నిజంగా ఇది ఆశ్చర్యానికి గురి చేస్తుందంటున్నారు. దీనికి ప్రధాన కారణం అధికార పార్టీ ఎమ్మెల్యేల వత్తిడి కూడా కొంత ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. అదే సమయంలో ఎనిమిది జిల్లాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆందోళనలో ఉన్నారు. అనంతపురం, కోనసీమ, అనకాపల్లి, తూర్పు గోదావరి, నెల్లూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. గుంటూరు, ప్రకాశం, విజయవాడ వంటి ప్రాంతాల్లోనూ తక్కువ దరఖాస్తులు వచ్చాయంటున్నారు. అయితే బెల్ట్ షాపులు పెరిగిపోవడంతో పాటు వైన్ షాపులనే మినీ బార్లుగా మలచి వ్యాపారాలను నిర్వహిస్తుండటంతో తాము బార్లకు లైసెన్సు ఫీజు చెల్లించి అనుమతులు పొందినా గిరాకీ రావడం కష్టమేనని భావించి వెనక్కు తగ్గి ఉంటారని అనుమానిస్తున్నారు. మరొకవైపు వ్యాపారులు సిండికేట్ అయ్యారన్న సందేహాలు కూడా ఉన్నాయి.ఎక్సైజ్



శాఖ తీసుకువచ్చిన కొత్త విధానం తమకు అనుకూలంగా లేదనీ.. దానివల్ల తమకు గిట్టుబాటు కాదని వ్యాపారులు ఆసక్తి చూపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతీ బార్‌కు కనీసం 4 దరఖాస్తులు వస్తేనే లాటరీ తీస్తామనే రూల్ పెట్టడంతో.. అదనపు ఏఆర్ఈటీ 15 శాతాన్ని తొలగించకపోవడం వ్యాపారులు లైసెన్స్‌లకు అప్లై చేసుకోకపోవడానికి ఒక కారణంగా భావిస్తున్నారు. మరోవైపు..ఇప్పటికే ఏపీలో మద్యం దుకాణాలకు అనుబంధంగా పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసుకునేందుకు ఇటీవలె ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. అంతేకాకుండా రూ.99 కి దొరికే క్వార్టర్ మద్యాన్ని బార్‌లలో అమ్మడానికి వీలు లేదనే నిబంధన కూడా తీసుకువచ్చింది.ఎన్టీఆర్ జిల్లాలో 130 బార్‌లు ఉండగా.. కేవలం 10 బార్‌లకే దరఖాస్తులు వచ్చాయి. గుంటూరు జిల్లాలో 110కి గానూ 9 బార్‌లకు మాత్రమే 4 లేదా అంతకంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. కృష్ణా జిల్లాలో 39 బార్‌లు ఉండగా.. వాటిలో ఏడింటికి.. కర్నూలు జిల్లాలో 23 బార్‌లకు 6 బార్లకు మాత్రమే 4 లేదా అంతకుమించి అప్లికేషన్లు వచ్చాయి.మొత్తం 3,332 మంది రూ.10 వేలు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ.. వారంతా అప్లికేషన్ చేసుకున్నారని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నెల 30వ తేదీన ఉదయం 8 గంటల నుంచి లాటరీ తీసే ప్రక్రియ మొదలు అవుతుందని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిషాంత్ కుమార్ వెల్లడించారు. వినాయక చవితి, బ్యాంకు సెలవుల కారణంగా.. అప్లికేషన్ల స్వీకరణ గడువును పొడిగించినట్లు తెలిపారు.

# మినపప్పుతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు.. బరువుకు చెక్, ఇంకా



మనం తీసుకునే ఆహారాలలో పప్పులకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు వంటి పప్పులు పోషకాలు సమృద్ధిగా ఉండి మనకు ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. ప్రస్తుత మనం మినపప్పు యొక్క ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకుందాం. సహజంగా మనం అందరి ఇళ్లలోనూ మినపప్పును ఎక్కువగా ఉపయోగిస్తాం. ప్రతిరోజు ఉదయం బ్రేక్ఫాస్ట్ చేసుకోవడానికి మినపప్పును వాడుతూ ఉంటాం. మినపప్పులో ఫుల్ పోషకాలు ఇడ్లీ, దోశ, వడ ఇలా మినపప్పు తో చేసే అనేక ఆహారాలు మన శరీరానికి కావలసిన పోషకాలను ఇస్తున్నాయి. మినపప్పు లో ప్రోటీన్, ఫైబర్, ఐరన్, మాంగనీస్, పొటాషియం, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. మినపప్పు లో ప్రోటీన్ మరియు ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది బరువు తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న వారికి మంచి ఎంపికగా చెప్పవచ్చు. మినపప్పుతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు మినపప్పులో అధిక ప్రోటీన్ కంటెంట్ కండరాల నిర్మాణంలో దోహదం చేస్తుంది. ఇది మెటబాలిజాన్ని పెంచుతుంది. బరువు నిర్వహణలో సహాయపడుతుంది.మినపప్పులోని ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. మీరు ఎక్కువసేపు తృప్తిగా ఉండేలా చేస్తుంది. చిరుతిండ్లు తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఈ పప్పు తక్కువ క్యాలరీలతో కూడి ఉంటుంది. మినపప్పును ఆహారంలో భాగంగా చేర్చడం అదనపు క్యాలరీలు జోడించకుండా అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఖనీలివతీవట ఃఎ రోజంతా చురుకుగా ఉండేలా చేసే మినపప్పు మినపప్పు లో ఉండే పోషకాలు బరువు తగ్గించే ప్రయత్నాలకు తోడ్పడుతూ మొత్తం ఆరోగ్యాన్ని మద్దతును ఇస్తాయి. ఐరన్ శక్తి స్థాయిలను పెంచుతాయి. మినపప్పుతో చేసిన ఆహారాలు మీరు రోజంతా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మినపప్పులో ఉండే పొటాషియం శరీరంలోని ద్రవ సమతుల్యతను నిర్వహించడంలో సహాయపడుతుంది. హైబీపీ, డయాబెటిస్ కు మినపప్పుతో చెక్ మెగ్నీషియం కండరాల పనితీరుకు మద్దతు ఇస్తుంది.మినపప్పు ఎముకలకు బలాన్ని ఇస్తుంది.రక్తపోటును మెరుగుపరచటానికి, డయాబెటిస్ ను తగ్గించటానికి సహా యపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రక్త హీనతను నివారించటానికి కూడా మినపప్పు ఉపయోగపడుతుంది. మినపప్పు అనేక ప్రయోజనాలను అందించినప్పటికీ, ప్రభావవంతమైన బరువు తగ్గడానికి సమతుల్య ఆహారం మరియు నిత్యం వ్యాయామం చేయడం అనేది అవసరం. మినపప్పును తీసుకునేవారు మితంగా తీసుకోవటం మంచిది.

# దానిమ్మ తొక్కే కదా అని పారేస్తున్నారా? ఈ బెనిఫిట్స్ తెలిస్తే వదిలిపెట్టరు!



దానిమ్మ గింజలు మాత్రమే కాదు దానిమ్మ తొక్కలు కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. చాలామంది దానిమ్మ గింజలు ఒలిచిన తర్వాత తొక్కలను పడేస్తూ ఉంటారు. అయితే దానిమ్మ గింజలలో, మాత్రమే కాదు తొక్కలలో ఉండే పోషకాలు మనకు బాగా ఉపయోగపడతాయి. దానిమ్మ తొక్కలలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్ మరియు ఖనిజాలు ఉంటాయి. దానిమ్మ తొక్కలతో చాలా బెనిఫిట్స్ దానిమ్మ తొక్కలను మన ఆహారంలో భాగంగా చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. దానిమ్మ తొక్కలను ఎండబెట్టి పొడిలా చేసుకుని టీ చేసుకుని తాగవచ్చు. అంతేకాదు దానిమ్మ తొక్కల నుండి తీసిన సప్లిమెంట్లను కూడా మనం తీసుకోవచ్చు. దానిమ్మ తొక్కల పొడిని నీళ్లలో కలిపి పేస్టులా చేసి చర్మానికి, జుట్టుకి రాసుకుంటే కూడా మంచి ఫలితాలు ఉంటాయి. అసలు దానిమ్మ తొక్కలతో ఎటువంటి ఆరోగ్యప్రయోజనాలు కలుగుతాయి అనేది ప్రస్తుతం చూద్దాం.ని దానిమ్మ తొక్కలతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు దానిమ్మ తొక్కలతో జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దానిమ్మ తొక్కల లోని ఫైబర్ మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. పేగు కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. దానిమ్మ తొక్కలు గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి, శరీరంలోని కొలెస్ట్రాల్ ను నియంత్రించడానికి బాగా పనిచేస్తాయి. దానిమ్మ తొక్కలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలో మంటను తగ్గించడానికి కూడా దోహదం చేస్తాయి. దానిమ్మ తొక్కలతో అందం, ఆరోగ్యం దానిమ్మ తొక్కలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు నోట్లో బ్యాక్టీరియా పెరుగుదలను నియంత్రిస్తాయి. దంత సమస్యలను నివారిస్తాయి. దానిమ్మ తొక్కలు జుట్టు ఆరోగ్యానికి ఎంతో బాగా పనిచేస్తాయి. చుండ్రు నివారించడానికి, జుట్టు రాలకుండా ఉండడానికి పేస్టులా చేసుకుని తలకు పెట్టుకుంటే మంచిది. ఇక దానిమ్మ తొక్కలను టీ గా గాని, పొడిగా గాని చేసుకొని ఆహారంలో భాగంగా తీసుకోవడం చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. దానిమ్మ తొక్కలు ఇలా తీసుకుంటేనే బెస్ట్ చర్మం యవ్వనంగా కనిపించడానికి, ముడతలు రాకుండా, వృద్ధాప్య ఛాయలు లేకుండా ఉండడానికి దానిమ్మ తొక్కలు ఉపయోగపడతాయి. దానిమ్మ తొక్కలో క్యాన్సర్ ను నివారించే లక్షణాలు ఉన్నాయి. క్యాన్సర్ కణాల పెరుగుదలను ఇవి నిరోధిస్తాయి.ఇన్ని ప్రయోజనాలు ఉన్న దానిమ్మ తొక్కలను ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది. కాకుంటే మన ఆహారంలో దేనిని భాగంగా చేసుకున్నప్పటికీ దానిని మితంగానే తీసుకోవాలి. అధికంగా తీసుకోవడం అనర్థాలకు కారణం అవుతుంది.

# వాడిన నూనెను మళ్ళీ వాడుతున్నారా? అయితే హాస్పిటల్ లో బెడ్ కన్ఫర్మ్!

మనం వంట చేయడానికి రకరకాల నూనెలను ఉపయోగిస్తూ ఉంటాం. అయితే కొన్ని రకాల వంటలు చేసిన తర్వాత మళ్లీ ఆ నూనెను రీసైకిల్ చేసి వాడుతూ ఉంటాం. కానీ అలా రీసైకిల్ చేయడం ఏమాత్రం మంచిది కాదని వాడిన నూనెను మళ్లీ మళ్లీ వాడటం వల్ల ఆరోగ్యసమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మన సమాజంలో దీనిపైన పెద్దగా అవగాహన లేకపోవడం వల్ల ఇప్పటికి చాలామంది ఇళ్లల్లో వాడిన నూనెను మళ్లీ మళ్లీ వాడుతున్నారు. వాడిన నూనె మళ్ళీ వాడితే వచ్చే రోగాలివే ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ మళ్లీ వేడి చేయడం చాలా ప్రమాదకరమని, అది అనేక అనారోగ్యాలకు దారితీస్తుంది అని చెబుతున్నారు వైద్యులు. నూనెను మళ్లీ మళ్లీ వేడి చేయడం వల్ల అందులో హానికరమైన రసాయనాలు ఉత్పన్నమవుతాయని, ఇవి గుండె జబ్బులు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతాయని




చెబుతున్నారు. నూనె పదేపదే వేడి చేస్తే ట్రాన్స్ ఫ్యాట్స్ పెరిగే ప్రమాదం నూనెని ఎక్కువగా వేడి చేసినప్పుడు అందులో ట్రాన్స్ ఫ్యాట్స్ పెరుగుతాయి. ఇవి ఆరోగ్యానికి హానికరంగా మారుతాయి. అంతేకాదు నూనె వేడి చేయడం వల్ల దాని నాణ్యత క్షీణించి రుచి కూడా మారిపోతుంది. పదేపదే వేడి చేసిన నూనెను వాడడం వల్ల అందులో విషపూరిత పదార్థాలు విడుదలై ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. నూనె మళ్ళీ మళ్ళీ వాడితే విషపూరిత రసాయనాల ఉత్పత్తి గారెలు, పూరీలు, పకోడీలు ఇతర తినుబండారాలు తయారు చేసినప్పుడు మిగిలిన నూనెను పార పోయకుండా మళ్లీ వినియోగించడం వల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, అందులో ఉత్పన్నమయ్యే హానికరమైన రసాయనాలు శరీరంలో ఫ్రీ రాడికల్స్ పెరిగి కణాలను దెబ్బతీసేలా చేస్తాయని చెబుతున్నారు. ఇక తరచుగా వినియోగించిన నూనెను పదేపదే వినియోగించడం వల్ల హైపర్ టెన్షన్ వచ్చే సమస్య కూడా ఉందని హెచ్చరిస్తున్నారు. వంట నూనెల వినియోగంలో జాగ్రత్త అవసరం ముఖ్యంగా మాంసాహారాన్ని వేయించిన నూనెలను పదేపదే వాడితే అది మిమ్మల్ని కచ్చితంగా ఆసుపత్రి పాలు చేస్తుంది. హాస్పటల్లో బెడ్ రిజర్వ్ చేసుకునే పరిస్థితికి తీసుకువస్తుంది. కనుక ఆరోగ్యంగా ఉండాలని భావించేవారు వంట నూనెల వినియోగంలో జాగ్రత్త వహించాలి, నూనెను వాడుతున్నప్పుడు ఎంతసేపు వేడి చేశాం, ఎంత మొత్తంలో వాడుతున్నాం అనే విషయాలను తెలుసుకొని తదనుగుణంగా ప్రవర్తించాలి. లేదంటే అనవసరమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది.

# చింతపండే కదా అని తేలిగ్గా తీసి పారేశారో..!!



చింతపండు లేదా చింతకాయలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అనేక ఆరోగ్య సమస్యలకు ఇది హోమ్ మెడిసిన్ గా ఉపయోగపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: చింతపండులో శక్తివంతమైన యాంటీమైక్రోబయల్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి హానికరమైన బాక్టీరియా, ఫంగస్‌తో పోరాడతాయి. తద్వారా ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. సహజ రోగనిరోధక శక్తిని కాలక్రమేణా పెంచుతాయి. కణాలను నష్టం నుండి కాపాడుతుంది: ఫినాలిక్స్ వంటి యాంటీఆక్సిడెంట్ అధికంగా ఉండే సమ్మేళనాలు చింతపండులో ఉన్నాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడం, క్యాన్సర్, గుండె సమస్యలు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: చింతలోని సహజమైన పులుపు లక్షణాలు మలబద్ధకాన్ని నివారిస్తాయి. టార్టారిక్ ఆమ్లం ఉండటం వల్ల ప్రేగు కదలికలను మెరుగుపరుస్తుంది. ఇది ప్రతిరోజూ తేలికగా, సౌకర్యవంతంగా ఉండటానికి సహాయపడుతుంది. సాధారణ కడుపు సమస్యలను తగ్గిస్తుంది: చింతపండు కడుపు నొప్పి, అసౌకర్యాన్ని తగ్గిస్తుంది. ముఖ్యంగా అజీర్ణం, ఉబ్బరం లేదా తేలికపాటి జీర్ణశయాంతర సమస్యలు తలెత్తితే చింతపండు తీసుకోవడం ద్వారా నివారించవచ్చుఊబకాయం తగ్గించే ఆహారాలు ఇవే!" గాయాలను నయం చేయడంలో సహాయపడుతుంది: చింతచిగురు, చింత చెట్టు బెరడు. గాయాలను నయం చేయడంలో సహాయపడతాయి. గాయాలను శుభ్రపరచడానికి, ఇన్ఫెక్షన్లను తొలగించడానికి, చర్మంపై పైపూతగా పూసినప్పుడు వేగంగా కోలుకోవడానికి మద్దతు ఇస్తుంది.రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: చింతగింజ సారం రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించగలదని అధ్యయనాల్లో తేలింది. ఇది సహజ మార్గాల్లో డయాబెటిస్ నిర్వహణకు ఉపయోగపడుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది: చింతపండు కొలెస్ట్రాల్ స్థాయి, రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఆరోగ్యకరమైన హృదయ సంబంధ వ్యవస్థకు తోడ్పడుతుంది. గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. చింతపండును సాంప్రదాయకంగా జ్వరం, మలేరియా లక్షణాలను తగ్గించడానికి ఉపయోగిస్తారు. దీని పండు గుజ్జు, ఆకులు శరీర ఉష్ణోగ్రతను తగ్గించి ఉపశమనం కలిగిస్తాయి. పాము విషం ప్రభావాలను తగ్గిస్తుంది: చింతపండు గింజల సారం కొన్ని విష ఎంజైమ్‌ల ప్రభావాన్ని సైతం తగ్గించగలదని పరిశోధనలో తేలింది. ఇది గ్రామీణ ప్రాంతాల్లో పాము కాటు నుండి విషపూరిత ప్రభావాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాలేయం, శ్వాసకోశ ఆరోగ్యాన్ని కాపాడుతుంది: చింతపండులో హెపాటోప్రొటెక్టివ్, యాంటీ-ఆస్తమాటిక్ లక్షణాలు ఉన్నాయి. ఇది కాలేయాన్ని కాపాడుతుంది. ఆస్తమా, శ్వాసకోశ మంట లక్షణాలను తగ్గిస్తుంది. చింతపండు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. దీనిని ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని పొందవచ్చు.

# మీ కిడ్నీల ఆరోగ్యం మీ చేతుల్లోనే - ఈ పొరపాట్లు చేయద్దు..!!



కిడ్నీలు ముఖ్యమైన అవయవం. ఇవి రక్తాన్ని శుభ్రపరిచి, వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయి. ఇతర అవయవాల మీద ఉన్న శ్రద్ధ కిడ్నీల పైన కొందరు చూపటం లేదు. ఫలితంగా కిడ్నీ సమస్యలు, రాళ్లు సహా ఇతర సమస్యల బారిన పడుతున్నారు. దీంతో, కిడ్నీ సమస్యలు రాకుండా ఉండేలా కొన్ని సూచనలు వైద్యులు చేస్తున్నారు. మూత్ర పిండాల వ్యాధి నరాలు, ఇతర అవయవాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది చివరికి గుండె జబ్బులు, స్ట్రోక్, రక్తహీనతకు దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగినంత నీరు తాగటం చాలా ముఖ్యం. హైడ్రేట్ గా ఉండటం మూత్రాన్ని పలుచగా ఉండటంతో పాటుగా రాళ్ల ప్రమాదాన్ని తగ్గిస్తుందని వివరించారు. కనీసం ప్రతిరోజూ 8 నుంచి 10 గ్లాసుల నీరు తాగాలని సూచిస్తున్నారు. తాజా పండ్లు, తాజా కూరగాయలు, తృణధాన్యాలు, తక్కువ కొవ్వు లేదా కొవ్వు రహిత పాల ఉత్పత్తులు కిడ్నీ ఆరోగ్యా న్ని పెంచుతాయి. అధిక సోడియం, ప్రాసెస్ చేసిన ఆహారాలు, కొవ్వులు అధికంగా ఉన్న పదార్థా లకు దూరంగా ఉండాలిని హెచ్చరిస్తున్నారు. రక్తపోటు నియంత్రణ లో లేకపోతే కిడ్నీలోని రక్త నాళాల మీద ఒత్తిడి పెరుగుతుంది. మూత్ర పిండాల ఆరోగ్యానికి వ్యాయామం ఉపకరిస్తుంది. రక్తంలో మోతాదు మించిన షుగర్ లెవల్స్ ఉండటం వల్ల దీర్ఘకాలంలో మూత్రపిండాలను దెబ్ బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం వల్ల మూత్ రపిండాల వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. నాన్ స్టెరాయిడల్ యాంటీ ఇన్?ఫ్లమేటరీ డ్రగ్స్ వంటి కొన్ని నొప్పి నివారణ మందులు అధిక మోతాదులో లేదా దీర్ఘకాలంగా ఉపయోగించినప్పుడు కిడ్నీలకు హాని కలిగించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ధూమపానం రక్తనాళాలను దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజువారీ అలవాట్లను క్రమం తప్ప కుండా పాటించడం వల్ల మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చుని నిపుణులు చెబుతున్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## అచ్చంగా తండ్రిని తలపిస్తూ.. బౌండరీల మోతతో వైరలవుతున్న ఆర్యవీర్..!

దిగ్గజ క్రికెటర్ల వారసులు మైదానంలో చెలరేగిపోతున్నారు. తమ తండ్రులను తలపించే బ్యాటింగ్‌తో అభిమానులను అలరిస్తున్నారు. టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్ అచ్చం తండ్రిలానే విధ్వంసక ఇన్నింగ్స్‌లతో 'శెభాష్' అనిపించుకుంటున్నాడు. నిరుడు నవంబర్‌లో కూచ్ బెహర్ ట్రోఫీ లో చెలరేగి ఆడిన ఆర్యవీర్ 3 పరుగుల తేడాతో ట్రిపుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. ఇప్పుడు ఈ యువకెరటం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో బౌండరీల మోతతో విరుచుకుపడ్డాడు.ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో ఆర్యవీర్ సెహ్వాగ్ మెరుపులు మెరిపిస్తున్నాడు. వేలంలో రూ. 8లక్షలు పలికిన ఈ పదిహేడేళ్ల కుర్రాడు సెంట్రల్ ఢిల్లీ కింగ్స్ తరఫున ధనాధన్ బ్యాటింగ్‌తో బౌలర్లను భయపెడుతున్నాడు. ఆగస్టు 27న అరుణ్ జైట్లీ మైదానంలో ఈ చిచ్చరపిడుగు ఈస్ట్ ఢిల్లీ రైడర్స్ బౌలర్లకు చుక్కలు చూపిస్తూ నాలుగు బౌండరీలు బాదాడు. టీమిండియా పేసర్ నవ్‌దీప్ సైనీ ఓవర్లో ఆర్యవీర్ కవర్ డ్రైవ్‌తో రెండు ఫోర్లు కొట్టడం విశేషం. 16 బంతుల్లోనే 22 రన్స్ చేసిన ఆర్యవీర్ క్రీజులో ఉన్నంత సేపు తన తండ్రి వీరూలానే దూకుడుగా ఆడాడు. దాంతో.. కొన్నేళ్ల క్రితం ఇదే స్టేడియంలో సెహ్వాగ్ ఆడిన ఆటను గుర్తు చేసుకుంటున్నారు అభిమానులు.నిరుడు కూచ్ బెహర్ ట్రోఫీలో తన తనయుడు ట్రిపుల్ సెంచరీ మిస్ అయ్యాక వీరూ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టాడు. పరుగులు సాధించాలనే కసిని అలాగే కొనసాగించాలని, డాడీ కంటే ఎక్కువ సెంచరీలు కొట్టాలని తన సుపుత్రుడిని సెహ్వాగ్ మనఃస్ఫూర్తిగా దీవించాడు. 'ఆర్యవీర్ సెహ్వాగ్ చాలా అద్భుతంగా ఆడావు. 23 పరుగుల తేడాతో ఫెరారీని మిస్ అయ్యావు. అయినా పర్లేదు చాలా బాగా ఆడావు. నీలోని ఈ కసిని అలాగే కొనసాగించు. మీ డాడీ కంటే ఎక్కువ సెంచరీలు, ద్విశతకాలు, ట్రిపుల్ సెంచరీలు కొట్టు. ఇలానే ఆడుతూ ఉండు' అని వీరూ తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు.



### 51 ఫోర్లు, 3 సిక్సర్లు

కూచ్ బెహర్ ట్రోఫీలో ఢిల్లీ ఓపెనర్‌గా బరిలోకి దిగిన ఆర్యవీర్ సెహ్వాగ్ ఎడాపెడా బౌండరీలు దంచేశాడు. మేఘాలయా బౌలర్లకు చుక్కలు చూపిస్తూ శతకం సాధించాడు. అంతటితో ఆగకుండా తన విధ్వంసాన్ని కొనసాగిస్తూ ట్రిపుల్ సెంచరీకి చేరువయ్యాడు. అయితే.. అనూహ్యంగా 3 పరుగుల దూరంలో బౌల్డ్ అయ్యాడు. ఆర్యవీర్ మెరుపు ఇన్నింగ్స్‌లో 51 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి.

## అతనే నా ఫేవరేట్ తెలుగు హీరో: ధోనీ

సౌతిండియాలో సూపర్ స్టార్ రజనీకాంత్‌తో పాటు సూర్య అంటే తనకు చాలా ఇష్టమని టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తెలిపాడు. సమయం దొరికితే వారి సినిమాలు చూస్తానని చెప్పాడు. గతంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధోనీ.. ఫేవరేట్ హీరోలకు గురించి ప్రశ్నించగా ఈ వ్యాఖ్యలు చేశాడు. సూర్యకు చెందిన సింగమ్ మూవీని సబ్‌టైటిల్స్‌తో చూశానని, బాగా నచ్చిందని కూడా ధోనీ చెప్పాడు.రజనీకాంత్ అంటే తనకు చిన్నప్పటి నుంచి ఇష్టమని ధోనీ అనేక ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. రజనీకాంత్‌కు తాను డైహార్డ్ ఫ్యాన్ అని, ఆయన సినిమాలు చిన్నప్పటి నుంచి చూసేవాడినన్నాడు. తెలుగు హీరోల గురించి ధోనీ ఎక్కడా నేరు ప్రస్తావించకున్నా.. అల్లు అర్జున్, మెగాస్టార్ చిరంజీవి, సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు చూస్తారనే ప్రచారం ఉంది.తన జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఎంఎస్ ధోనీ అన్‌టోల్డ్ స్టోరీస్ మూవీకి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో జరగ్గా.. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజమౌళిపై ధోనీ ప్రశంసల జల్లు కురిపించాడు. రాజమౌళి సినిమాలంటే తనకు ఇష్టమని, ఆయనతో కలిసి వేదిక పంచుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు.ధోనీ తన సొంత నిర్మాణ సంస్థ 'ధోనీ ఎంటర్‌టైన్‌మెంట్' ద్వారా తమిళంలో 'లెట్స్ గెట్ మ్యారీడ్' (అనే సినిమాను నిర్మించారు. ఈ సినిమా తెలుగులోకి కూడా రిలీజ్ అయ్యింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో ధోనీ సతీమణి సాక్షి సింగ్ పాల్గొని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అంటే తనకు ఇష్టమని తెలిపింది.'ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ లేని రోజుల్లోనే హిందీలోకి డబ్ అయిన అల్లు అర్జున్ సినిమాలను యూట్యూబ్‌లోని గోల్డ్‌మైన్ ప్రొడక్షన్స్ ఛానెల్‌లో చూసేదాన్ని. అల్లు అర్జున్‌కు సంబంధించిన అన్ని సినిమాలను చూశాను. నేను అల్లు అర్జున్‌కు పెద్ద అభిమానిని. ప్రస్తుతానికి ఆయనతో సినిమా తీసేంత బడ్జెట్ మా దగ్గర లేదు. కానీ భవిష్యత్తులో తప్పకుండా ప్రయత్నిస్తాం'అని సాక్షి సింగ్ చెప్పుకొచ్చారు.



## భారత్, పాక్‌లలో ఎవరూ గెలవరు.. గెలిచేది వాళ్లేనట!

### ప్రోమోపై వివాదం.. బాసిత్ అలీ సంచలన వ్యాఖ్యలు

ఆసియా కప్ 2025 కోసం సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ విడుదల చేసిన అధికారిక ప్రోమో వివాదానికి దారితీసింది. ఆ ప్రోమోలో భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్‌ను అధికంగా చూపించడంపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై స్పందించిన బాసిత్ అలీ.. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ, క్రికెట్ కు ప్రాధాన్యత ఇవ్వకుండా డబ్బు సంపాదించడంపైనే బ్రాడ్‌కాస్టర్లు దృష్టి పెట్టారని ఆరోపించారు. ఈ టోర్నమెంట్ వల్ల కేవలం బ్రాడ్ కాస్టర్స్‌కు మాత్రమే లాభం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఇందులో భారత్–పాకిస్థాన్ మ్యాచ్ సెప్టెంబర్ 14న జరగనుంది.బాసిత్ అలీ తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ.. ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్థాన్ లేదా శ్రీలంక విజేతలు కావని, కేవలం ప్రసారకర్తలు మాత్రమే నిజమైన విజేతలు అవుతారని పేర్కొన్నారు. "ప్రపంచవ్యాప్తంగా జరిగే వివిధ లీగ్‌లలో వాణిజ్య ప్రయోజనాలు క్రికెట్‌ను వెనక్కి నెట్టాయి. ఈ ఆసియా కప్‌లో కూడా అదే జరుగుతుంది. పాకిస్తాన్ గెలవదు, భారత్ గెలవదు, శ్రీలంక గెలవదు, కేవలం బ్రాడ్‌కాస్టర్స్ మాత్రమే గెలుస్తారు" అని ఆయన అన్నారు. ఆటగాళ్లు మైదానంలో నిర్ణయాలు తీసుకోరని, ప్రసారకర్తలే ఈ నిర్ణయాలను ప్రభావితం చేస్తారని కూడా ఆయన పేర్కొన్నారు.ఇరు దేశాల మధ్య ఉన్న రాజకీయ ఉద్రిక్తతల కారణంగా భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌పై మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. బీసీసీఐకి విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి లభించినప్పటికీ.. చాలా మంది క్రికెటర్లు, అభిమానులు ఈ మ్యాచ్‌పై విమర్శలు చేస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ తో ఆడకూడదని అభిమానుల్లో ఒక వర్గం డిమాండ్ చేస్తోంది. దీనితో పాటు సోనీ స్పోర్ట్ నెట్‌వర్క్‌ను, ఈ మ్యాచ్ ను ప్రోత్సహిస్తున్న బీసీసీఐ, వీరేంద్ర సెహ్వాగ్ లను కూడా అభిమానులు విమర్శిస్తున్నారు.



## అశ్విన్ అంటే హడల్.. అత్యధికసార్లు ఔటయ్యింది వీళ్లే..!



ఐపీఎల్‌లో విజయంతమైన బౌలర్లు చాలామందే ఉన్నా రవిచంద్రన్ అశ్విన్ మాత్రం ప్రత్యేకం. స్పిన్ ఆల్‌రౌండర్‌గా ప్రత్యర్థులను వణికించిన యశ్.. రెండుసార్లు ఐపీఎల్ ట్రోఫీ అందుకున్నాడు. క్యారమ్ బాల్స్‌తో ఇబ్బందిపెట్టే యశ్ అంటే కొందరు బ్యాటర్లకు హడల్. ఈ మిస్టరీ స్పిన్నర్ బంతి అందుకున్నాడంటే వికెట్ కాపాడుకునేందుకు నానాతంటాలు పడేవాళ్లు.అశ్విన్ బౌలింగ్‌ను ఎదుర్కోలేక అత్యధిక సార్లు వికెట్ సమర్పించుకున్నవాళ్లలో రాబిన్ ఊతప్పఅగ్రస్థానంలో ఉన్నాడు. అతడు ఏకంగా ఏడు సార్లు ఔటయ్యాడు. అజింక్యా రహానేను ఆరు పర్యాయాలు పెవిలియన్ పంపాడు అశ్విన్. అంబటి రాయుడు, విధ్వంసక ఓపెనర్ క్రిస్ గేల్ ఐదుసార్లు అశ్విన్ ఓవర్లో వెనుదిరిగారు. క్వింటన్ డికాక్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, పార్థివ్ పటేల్ నాలుగోసారి అశ్విన్ బౌలింగ్‌లో ఔటయ్యారు.అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి అందరినీ ఆశ్చర్యపరిచిన రవిచంద్రన్ అశ్విన్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి వైదొలిగి మరో షాకిచ్చాడు. కనీసం ఐపీఎల్‌లోనైనా అతడిని చూడొచ్చు అనుకున్న అభిమానులను అవాక్కయ్యేలా చేశాడు. 19వ సీజన్‌కు ముందు తనను అట్టిపెట్టుకుంటారా? వదిలేస్తారా? అని చెన్నై సూపర్ కింగ్స్ నుంచి స్పష్టత కోరిన అశ్విన్ హఠాత్తుగా వీడ్కోలు బాంబ్ పేల్చాడు.అయితే.. విదేశీ టీ20 లీగ్స్‌లో ఆడేందుకే ఈ స్పిన్ దిగ్గజం రిటైర్మె?ంట్ ప్రకటించాడనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇంగ్లండ్ వేదికగా జరిగే 'ది హండ్రెడ్ లీగ్'పెయశ్ ఆసక్తి చూపిస్తున్నాడట. అదే జరిగితే ఈ టోర్నీలో ఆడిన మొదటి భారతీయుడిగా అశ్విన్ చరిత్ర సృష్టిస్తాడు. ఐపీఎల్‌లో 16 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఐదు ఫ్రాంచైజీలకు ఆడాడీ లెజెండరీ బౌలర్. తన స్పిన్ మ్యాజిక్‌తో187 వికెట్లు తీసి ఈ లీగ్‌లో ఐదో అత్యధిక వికెట్ల వీరుడిగా రికార్డు నెలకొల్పాడీ తమిళ తంబీ.

## ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో చరిత్ర సృష్టించిన చికిత.. అభినందించిన డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్ : ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో ఇండియా తరఫున చరిత్ర సృష్టించిన తెలంగాణ ముద్దుబిడ్డ చికితనుఅభినందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందించారు. రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత తానిపర్తి ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్‌షిప్స్‌లో అండర్–21 మహిళల విభాగంలో స్వర్ణ పతకం సాధించడంపై డిప్యూటీ సీఎం భట్టి హర్షం వ్యక్తం చేశారు. విశ్వవేదికలపైనే దేశ పతాకాన్ని రెపరెపలాడిస్తున్న చికిత మరిన్ని ఘన విజయాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.


## ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్

భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఐపీఎల్‌కు వీడ్కోలు పలికాడు. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన అశ్విన్.. తాజాగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి కూడా తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ మేరకు వినాయక చవితి రోజున బుధవారం (ఆగస్టు 27, 2025) సోషల్ మీడియా పోస్ట్ పెట్టాడు.ప్రతి ముగింపుకి ఒక కొత్త ఆరంభం ఉంటుందని పెద్దలు అంటారు. ఐపీఎల్ క్రికెటర్‌గా నా ప్రయాణం ఈ రోజుతో ముగుస్తోంది, కానీ ప్రపంచవ్యాప్తంగా వివిధ లీగ్‌లలో ఆటను అన్వేషించే నా సమయం ఈ రోజు నుంచే మొదలవుతుంది. ఇన్నేళ్ల పాటు నాకు ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలను, అనుబంధాలను ఇచ్చిన అన్ని ఫ్రాంచైజీలకు, ముఖ్యంగా ఐపీఎల్, బీసీసీఐకి నా కృతజ్ఞతలు. ముందున్న నా ప్రయాణాన్ని ఆస్వాదించడానికి, సద్వినియోగం చేసుకోవడానికి ఎదురుచూస్తున్నాను. అంటూ అశ్విన్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. ఐపీఎల్‌కు గుడ్‌బై చెప్పి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర ఫ్రాంచైజీ లీగ్స్‌లో ఆడాలని అశ్విన్ భావిస్తున్నాడు. అతడి పోస్ట్ ద్వారా తెలుస్తుంది.ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (అూఐ), పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ వంటి ఐదు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. అలాగే పంజాబ్ జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. ఐపీఎల్‌లో మొత్తం 221 మ్యాచ్‌లు ఆడిన అశ్విన్ 187 వికెట్లు పడగొట్టాడు. ఈ లీగ్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు. 2025లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన అశ్విన్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఈ సీజన్‌లో అతను 9 మ్యాచ్‌లలో కేవలం 7 వికెట్లు మాత్రమే తీశాడు.



ఇయ్యాల తెలంగాణ

శుక్రవారం 29-08-2025




# ముంబై టు హైదరాబాద్.. ఆ మూవీ కోసం టీమ్ ఆగయా!



టాలీవుడ్ సినిమాలకు సంబంధించి ఎప్పటికప్పుడు నెట్టింట పలు వార్తలు వైరల్ అవుతూనే ఉంటాయి. మూవీల అప్డేట్లు, రిలీజ్ డేట్స్ పై రూమర్స్ సహా అనేక విషయాలపై ఊహాగానాలు చక్కర్లు కొడుతుంటాయి. దాదాపు ప్రతిసారి అవి నిజమవుతూనే ఉంటాయి. ముందు వార్తలు.. ఆ తర్వాత అవే నిజాలుగా మారడం తెలిసిన విషయమే. అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతోంది. పాన్ ఇండియా హీరో నటిస్తున్న పాన్ ఇండియా ఫన్ మూవీ కోసం ముంబై నుంచి ఓ టీమ్ వస్తుందని సమాచారం. సదరు మూవీ ట్రైలర్ ను కట్ చేయడానికి హైదరాబాద్ కు నేడు చేరుకుంటుందని సినీ వర్గాలతోపాటు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు ఆ టీమ్ ఏ సినిమా కోసమోనని అంతా మాట్లాడుకుంటున్నారు. అయితే పాన్ ఇండియా ఫన్ మూవీ అన్నారు కాబట్టి.. అది రాజాసాబ్ అయ్యి ఉండొచ్చని గెస్ చేస్తున్నారు సినీ ప్రియులు, నెటిజన్లు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లీడ్ రోల్ లో స్టార్ డైరెక్టర్ మారుతి.. హారర్ కామెడీ ఎంటర్టైనర్ గా ఆ మూవీని తెరకెక్కిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఆ సినిమా షూటింగ్ రీసెంట్ గా మళ్లీ మొదలైంది. టాలీవుడ్ కార్మికుల సమ్మె వల్ల కొన్ని రోజులపాటు బ్రేక్ పడగా.. ఇప్పుడు మళ్లీ ఊపందుకుంది. హైదరాబాద్ లో ఇప్పుడు ప్రభాస్ తో పాటు పలువురు యాక్టర్స్ పై మేకర్స్ కీలకమైన సీన్స్ ను షూట్ చేస్తున్నారని సమాచారం. ఆ తర్వాత వచ్చే నెలలో మూవీ టీమ్ కేరళ వెళ్లనుందని.. అక్కడ ప్రభాస్ ఇంట్రడక్షన్ సాంగ్ ను చిత్రీకరించనున్నారని సినీ వర్గాల సమాచారం. మరో రెండు పాటల షూట్ కోసం విదేశాలకు వెళ్లనుండగా ఆ షెడ్యూల్ తో షూటింగ్ కు మేకర్స్ గుమ్మడికాయ కొట్టనున్నారని తెలుస్తోంది. ఏదేమైనా జెట్ స్పీడ్ లో షూటింగ్ ను పూర్తి చేస్తారని టాక్. అయితే డిసెంబర్ 5న సినిమా రిలీజ్ కానుందని ఇప్పటికే మేకర్స్ ప్రకటించినా.. సంక్రాంతికి వాయిదా పడుతుందని టాక్ వినిపిస్తోంది. నిర్మాత విశ్వప్రసాద్ కూడా పరోక్షంగా అదే తెలిపారు. దీంతో ప్రభాస్.. సంక్రాంతి రేసులో దిగుతారని అనుకుంటున్నారు. మరి ముంబై నుంచి హైదరాబాద్ వస్తున్న టీమ్.. రాజాసాబ్ కోసమా లేక వేరే మూవీ కోసమా అన్నది తెలియాల్సి ఉంది.

# తారక్ నెక్స్ట్ మూవీకి బ్రేక్ పడిందా?



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ రీసెంట్ గా బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. బీ టౌన్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి వార్-2 మూవీలో కీలక పాత్ర పోషించారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఆ సినిమాలో విక్రమ్ గా కనిపించారు. ఆదిత్య చోప్రా నిర్మించిన ఆ మూవీలో తన నటనతో మెప్పించారు. కానీ ప్రముఖ యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ లో భాగంగా బ్లాక్ బస్టర్ హిట్ వార్ మూవీకి సీక్వెల్ గా వచ్చిన వార్-2తో అనుకున్నంత స్థాయిలో హిట్ మాత్రం అందుకోలేకపోయారు. బాలీవుడ్ డెబ్యూ మూవీతో అనుకోకుండా కంగుతిన్నారు. దీంతో జూనియర్ ఎన్టీఆర్ ఒకటి అనుకుంటే మరొకటి జరిగిందని అంతా అభిప్రాయపడ్డారు. అయితే వార్-2 రిలీజ్ కు ముందు తారక్ బాలీవుడ్ కెరీర్ పై అనేక వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. యష్ రాజ్ ఫిల్మ్స్ తో వార్-2 తర్వాత మరో మూవీ కూడా చేయనున్నారని టాక్ వినిపించింది. అందులో సోలో హీరోగా నటిస్తారని ప్రచారం జరిగింది. భారీ బడ్జెట్ తో ఆ సినిమాను యష్ సంస్థ నిర్మించనుందని టాక్ వచ్చింది. అదే సమయంలో యష్ రాజ్ ఫిల్మ్స్ తో కాకుండా సోలోగా బాలీవుడ్ లో ఇంకో సినిమా కూడా జూనియర్ ఎన్టీఆర్ చేయనున్నారని గుసగుసలు వినిపించాయి. త్వరలో అఫీషియల్ గా అనౌన్స్మెంట్ రానుందని ప్రచారం జరిగింది. కానీ వార్-2 రిజల్ట్ తర్వాత పరిస్థితుల్లో ఛేంజ్ వచ్చిందని ఇప్పుడు బీటౌన్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఫస్ట్ షో నుంచే మిక్స్ డ్ టాక్ అందుకున్న వార్-2.. నష్టాలు మూటగట్టుకోనుందని తెలుస్తోంది. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ లో కాస్ట్లీ మిస్ ఫైర్ అవుతుందని సమాచారం. నష్టాలు వస్తాయని అంచనాలు వస్తున్నాయి. అయితే ఇప్పుడు తారక్ సోలో హీరోగా నటించే బాలీవుడ్ ప్రాజెక్ట్ హోల్డ్ లోకి వెళ్లిందని ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. వార్-2 ఫుల్ రన్ తర్వాత సినిమాపై నిర్ణయానికి రావొచ్చని టాక్ వినిపిస్తోంది. అయితే తారక్ అలా డిసైడ్ అయ్యారా.. లేక మేకర్సా అనేది తెలియాల్సి ఉంది. అదే సమయంలో ఎన్టీఆర్ చేతిలో అనేక భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. కొన్నేళ్లపాటు ఆయనకు తీరిక దొరకడం కష్టమే. కాబట్టి బాలీవుడ్ సోలో మూవీని తారక్ చేస్తారో లేదో అంతా వేచి చూడాలి.

# 2025ని గ్రాండ్ గా ముగించేది ఆ ఇద్దరేనా?

అప్పుడే ఎనిమిది నెలలు పూర్తయింది. మరో నాలుగు నెలల్లో కొత్త ఏడాదిలోకి అడుగు పెట్టేస్తాం. మరి 2025ని గ్రాండ్ గా ముగించే టాలీవుడ్ హీరోలు ఎంత మంది అంటే? ఇద్దరు స్టార్లు మాత్రమే ప్రముఖంగా కనిపిస్తున్నారు. చెప్పుకోవడానికి చాలా మంది స్టార్లు ఉన్నారు? కానీ ఆ ఇద్దరు హీరోలపై మాత్రమే భారీ అంచనాలున్నాయి. వారిద్దరు ఎవరంటే నటసింహ బాలకష్ణ...పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాత్రమే. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే.. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య 'అఖండ 2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఒకే రోజు రెండు సినిమాలు: బాలయ్య నుంచి రిలీజ్ అవుతున్న తొలి పాన్ ఇండియా చిత్రమిది. అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. అన్ని పనులు పూర్తి చేసుకుని సెప్టెంబర్ 25న రిలీజ్ కానుంది. సరిగ్గా ఇదే రోజున పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'ఓజీ' కూడా రిలీజ్ తేదీగా లాక్ అయింది. గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతోన్న చిత్రమిది. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. పాన్ ఇండియాలో భారీ ఎత్తున రిలీజ్ అవుతున్న చిత్రమిది. ఈ రెండు సినిమాలు ఒకే రోజు బాక్సాఫీస్ వద్ద పోటీకి దిగడం విశేషం. ర వాళ్లతో పాటు వీళ్లు: దీంతో ఈ రెండు చిత్రాల్లో ఏ హీరోది పై చేయి అవుతుంది? అన్న దానిపై ఇప్పటికే జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఇండస్ట్రీ కూడా ఈ రెండు సినిమాలపై చాలా ఆశలే పెట్టుకుంది. అసలే ఈ ఏడాది సరైన హిట్లు బాక్సాఫీస్ వద్ద నమోదు కానీ సంగతి తెలిసిందే. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయన సినిమా లన్నీ చతికిల పడినవే. దీంతో 'అఖండ-2', 'ఓజీ'లపై అంచనాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వీటితో పాటు మరికొన్ని చిత్రాలున్నా వాటిపై పెద్దగా బజ్ లేదు.సెప్టెంబర్ టూ డిసెంబర్ మధ్య రవితేజ సహా పలువురు హీరోలు క్యూలో ఉన్నారు. సీనియర్ల కంటే జూనియర్ బెటర్ గా: కానీ వీళ్లందరికంటే ఉత్తమ స్థానంలో యంగ్ హీరో తేజ సజ్జా కనిపిస్తున్నాడు. 'మిరాయ్' తో పాన్ ఇండి యాలో రిలీజ్ లో ఉన్నాడు. 'అఖండ 2', 'ఓజీ' తర్వాత బజ్ ఉన్న చిత్రంగా 'మిరాయ్' హైలైట్ అవు తుంది. ఆ తర్వాత 'డెకాయిట్', 'ఆంధ్రా కింగ్ తాలూకా' చిత్రాలున్నాయి. అనుష్క నటిస్తోన్న లేడీ ఓరియేంటెడ్ చిత్రం 'ఘాటీ'పైనా అంచనాలు భారీగానే ఉన్నాయి. 'ఇడ్లీకడై', 'కాంతార చాప్టర్ 1' లాంటి చిత్రాలున్నా అవి రెండు పరభాషా చిత్రాలు కావడంతో తెలుగు సినిమాలకు పోటీ కాదు.



# మిరాయ్ ట్రైలర్ రెడీ.. కొత్త రిలీజ్ డేట్ ఫిక్స్!

: సూపర్ హీరో సినిమాలంటే యూత్‌కు ఎప్పుడూ ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది. ఇటీవల హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో సత్తా చాటిన తేజ సజ్జా ఇప్పుడు మరో విజువల్ వండర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అతని కొత్త సినిమా మిరాయ్ మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తుండగా, టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ స్కేల్‌లో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌ను తెలుగు మాత్రమే కాకుండా పలు భాషల్లో ఒకేసారి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా మేకర్స్ ఒక కొత్త పోస్టర్‌తో పాటు సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఆ పోస్టర్‌లో మంజు మనోజ్ “బ్లాక్ స్వోర్డ్”గా, తేజ సజ్జా “మిరాయ్” శక్తిని ధరించి, ఒకరిపై ఒకరు తలపడుతున్న స్టైల్‌లో కనిపించారు. ఈ కాన్సెప్ట్ మరింత కురియాసిటీని రేపుతోంది. ఒకే స్క్రీన్‌పై ఇద్దరు పవర్ఫుల్ యాక్టర్స్, పురాతన శక్తులను ప్రతిబింబించే రెండు విభిన్న ఆయుధాలతో ఫైట్ చేయడం చూడటానికి మాస్ ఆడియన్స్ మాత్రమే కాదు, ఫ్యామిలీ ఆడియన్స్‌కూ థ్రిల్లింగ్‌గా అనిపించబోతుందని ఇండస్ట్రీ టాక్. అంతే కాదు, ఆగస్ట్ 28న మిరాయ్ అధికారిక ట్రైలర్‌ను రిలీజ్ చేయబోతున్నట్టు యూనిట్ ప్రకటించింది. ఈ ట్రైలర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు మరింత ఎత్తుకు చేరుతాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక సెప్టెంబర్ 12న మిరై గ్రాండ్‌గా 2ఆ, 3ఆ ఫార్మాట్లలో వరల్డ్ వైడ్ రిలీజ్ కాబోతోంది. బాక్సాఫీస్ దగ్గర భారీ కలెక్షన్లు రాబట్టడమే కాకుండా, తెలుగు సినిమాకి మరోసారి కొత్త మార్కెట్ తెరవాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. సినిమాలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రియ శరణ్, జయరామ్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మ్యూజిక్ డైరెక్టర్ గౌర హరి అందించిన బాణీలు ఇప్పటికే పాజిటివ్ టాక్ తెచ్చుకున్నాయి.



# దేవుడిని మోసం చేయలేవంటూ నటుడి భార్య పోస్టు

కోలీవుడ్ స్టార్ హీరో రవి మోహన్(జయం రవి) గత కొంత కాలంగా ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. భార్యకు కూడా తెలియకుండా విడాకులు ప్రకటించిన ఆయన, ఆ తర్వాత తన పేరును రవి మోహన్ గా మార్చుకుని మరోసారి వార్తల్లో నిలిచారు. ఆర్తితో విడాకులు ప్రకటించాక సింగర్ కెనీషాతో కలిసి ఎక్కువగా బయట కనిపిస్తూ వస్తున్నారు రవి మోహన్. తిరుమలో కెనీషాతో రవి మోహన్ ఇప్పటికే రవి మోహన్, కెనీషా కలిసి పలుసార్లు బయట కనిపించగా, రీసెంట్ గా వారిద్దరూ కలిసి తిరుమల వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. సంప్రదాయ దుస్తుల్లో దర్శనానికి వెళ్లిన వారి ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆర్తితో విడాకుల వివాదం కొనసాగుతుండగానే కెనీషాతో కలిసి రవి మోహన్ పదే పదే పబ్లిక్ కనిపించడం, పెళ్లిళ్లకు, పలు పార్టీలకు, గుడికి కూడా కలిసి వెళ్తుండటం చర్చనీయాంశంగా మారుతుంది. దేవుడిని మోసం చేయలేవు ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే ఆర్తి రీసెంట్ గా తన సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ చేశారు. నువ్వు ఇతరులను మోసం చేయొచ్చు, నిన్ను నువ్వు మోసం చేసుకోవచ్చు, కానీ దేవుడిని మోసం చేయలేవంటూ ఇన్స్టా స్టోరీలో పోస్ట్ పెట్టడంతో ఈ పోస్ట్ జయం రవి-కెనీషా తిరుమల టూర్ ను ఉద్దేశిస్తూ పెట్టిందే అని అందరూ భావిస్తున్నారు. నెలకు రూ.40 లక్షల భరణం డిమాండ్ గతంలో కూడా ఆర్తి పిల్లలను ఉద్దేశిస్తూ ఓ నోట్ ను షేర్ చేశారు. బెస్ట్ పేరెంట్స్ ఎప్పుడూ పిల్లల కోసమే ఆలోచిస్తారని, అమాయకులైన పిల్లల్ని అందరూ ప్రేమిస్తారని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా వారిని కాపాడుకోండి అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం రవి మోహన్, ఆర్తి విడాకుల కేసు కోర్టులో ఉండగా, భర్త నుంచి నెలకు రూ.40 లక్షల భరణం ఇప్పించాలని డిమాండ్ చేస్తూ పిటిషన్ వేశారు. కెనీషా వల్లే సమస్యలు అయితే సింగర్ కెనీషా, రవి మోహన్ ప్రేమలో ఉన్నారని కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. అసలు కెనీషా వల్లే తమ వైవాహిక జీవితంలో సమస్యలొచ్చాయని, ఆమె రాకముందు తమ లైఫ్ చాలా బావుందని ఆర్తి ఆరోపణలు చేశారు. కానీ రీసెంట్ గా తాను ఆర్తితో కలిసి ఉండలేనని రవి మోహన్ కోర్టుకు వివరించగా, ఆమె తన భర్త నుంచి భరణం కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు.





Edited, Printed, Published and Owned by KASHAPAGA SAHITYA, and Printed at THANMAYEE PRINTERS, D.No. 17-2-539,Shop No.7&8,Saidabad,Hyderabad,Telangana and Published at: H.No. 18-7-731, Gowlipura, Chatrinaka, Hyderabad-500053, Telangana.Editor: KASHAPAGA SAHITYA. “RNI No.TELTEL/2015/64243. Cell:7671859219 E-mail Id: iyyalatelangana@gmail.com